ఇంగ్లాండులో బొగ్గు కొరతవలన
రేడియోలు
సన్లయి తగ్గినది.
ధరలుకూడ పెరగవచ్చును.
కనుక మీరు రేడియో కొనే విషయం
త్వరలో నిర్ణయించు కొనండి.
విక్టరీ స్టోర్సు,
మెయిన్ బజారు, గుంటూరు.

ఆంధ్రపత్రిక.

216746

వైద్యులు - రిజిస్టరేషను
రిజిస్టరు కాబడుటకు, యూనివర్సలు రిజిస్ట్రేషను పొందుటకు ఆయుర్వేద వైద్యులు ఇండియాలోని అన్ని ప్రాంతములవారు రు. 1/- మనియార్డరు చేసిన అచ్చు దరఖాస్తుఫారము, వివరములు పంపబడును. ఈ తరుణమును మీ ప్రాంతమందలి వైద్యసోదరులందరకు తెలుపుడు.
రిజిస్ట్రార్,
ఎ. ఐ. ఎ. డి. ఎస్. సాలూరు. (B. N. R.)

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 33 No. 285 THURSDAY 6th MARCH 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

పంజాబ్‌లో లీగ్ మంత్రివర్గ ప్రతికూల ప్రదర్శనలు

'అదనపులాభాలలో కొంతభాగంపై ప్రభుత్వానికి హక్కువున్నది'

పారిశ్రామికవేత్తలకు ఆర్థికమంత్రి హెచ్చరిక

కొత్తబడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్రశాసనసభలో చర్చకు లియాకత్ ఆలీ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 4: కేంద్రప్రభుత్వబడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్తపన్నులను సమర్థిస్తూ ఈ రోజు కేంద్రశాసనసభలో ఆర్థికశాఖా మంత్రి లియాకత్ ఆలీఖాన్‌గారు, రవాణా శాఖామంత్రి జాన్ మత్తయి గారు మహాతీవ్రమైన ధోరణిలో ప్రసంగించారు. దేశంలో పరిశ్రమలు వృద్ధిచెంది ఉత్పత్తి యెక్కువకావాలం అవసరమనే వాదనను తాను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాననీ, బడ్జెట్‌లో పొందుపరిచిన ప్రతిపాదనలు ఉత్పత్తికి ప్రతిబంధకంగా పరిణమిస్తవని ఎవరైనా రుజువు చేసి తనకు నచ్చచెప్పగల్గినట్లయితే, ఆ ప్రతిపాదనలను ఉపసంహరిస్తానని ఆర్థికమంత్రి లియాకత్ ఆలీఖాన్‌గారు ఘంటాపథంగా చెప్పారు. తనను వేధించి, పీడించి ఒత్తిడిచేయ బూనుకున్నట్లయితే అంతమాత్రానికి తాను లొంగిపోయేరకం కాదనికూడా స్పష్టపరిచాడు.

ఆర్థికాభ్యున్నతికి పారిశ్రామికవేత్తలు తమ పాత్రను తాము సక్రమంగా, సవ్యంగా నిర్వహించకపోయినట్లయితే, భారత దేశవారిశ్రామికాభివృద్ధి సాధనకు తదితర సాదకోపాయాలు లేకపోలేదని జాన్ మత్తయిగారు, లియాకత్ ఆలీఖాన్‌గారు ఉభయులూ హెచ్చరిక జేశారు.

సోవియెట్ రష్యా పారిశ్రామికంగా స్వల్పకాలంలోనే అద్భుతమైన అభివృద్ధిని సాధించలేదా అని లియాకత్ ఆలీఖాన్‌గారు ఒక సాదృశ్యం తెచ్చారు. పారిశ్రామికవేత్తలు తక్కువ లాభాలకు ఇష్టపడి ఉత్పత్తి సాగించకపోయినట్లయితే, పరిశ్రమలను తక్షణమే జాతీయం చేసేవిషయమై ప్రభుత్వం ఆలోచించవలసివుంటుంది సుమా అని హెచ్చరిక చేశారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ఆర్థికమంత్రి లియాకత్ ఆలీఖాన్‌గారు కొత్త పన్ను విధింపు బిల్లులు రెండిటినీ తనకై తానే సొంత బాధ్యతపై 'సెలెక్టుకమిటీ' ఎదుటపెట్ట దలిచానని సభ్యులకు తెలియజేశారు.

యుద్ధసమయంలో తీసిన అత్యధిక లాభాల విచారణ సంఘస్థాపన బిల్లును కూడా కలుపుకొని మొత్తం మూడు బిల్లులనూ ఒకేబిల్లుగా సెలెక్టుకమిటీ పరిశీలన చేయవచ్చునని ఇక్కడ లాబీవర్గాలు అభిప్రాయపడుతున్నది. ఈ సెలెక్టు కమిటీలో 8 మంది కాంగ్రెసువారు, నల్గురు లీగ్లు, ఇద్దరు బ్రిటిషువారు, నల్గురు అనధికార సభ్యులు, ఇద్దరు ఏ పార్టీకి చెందనివారూ వున్నారు. ఇది వచ్చే సోమవారం నాటి నుంచీ పని ప్రారంభిస్తుందని తెలుస్తున్నది.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్తపన్నులలో కొన్ని మార్పులు రావచ్చుననికూడా లాబీవర్గాల అభిప్రాయం. ముఖ్యంగా ప్రత్యేకాదాయపుపన్ను, మూలధనంపన్ను మారవచ్చుననుకుంటున్నారు.

మూలధనం పన్ను విధింపు నిమిత్తం పెట్టిన 50 వేల రూపాయల పరిమితిని పెంచడానికి తనకూడా సుముఖంగా వున్నట్లు ఈ మధ్యాహ్నం లియాకత్ ఆలీఖాన్‌గారే సూచించివున్నారు. బహుశా 'సూపర్ టాక్స్' పరిమితికూడా మారవచ్చు. ప్రత్యేకాదాయపుపన్ను ఒక సంవత్సరం మాత్రమే అమలులోవుంటుందని లియాకత్ ఆలీఖాన్‌గారు నేడు స్పష్టంగా తెలియజేశారు.

లియాకత్ ఆలీ సమర్థన

బడ్జెట్ ప్రతిపాదనలపై ఇప్పటికి రెండు రోజులనుంచీ జరుగుతున్న చర్చకు ఆర్థిక శాఖామంత్రి ఈరోజు సమాధానం ఇస్తూ కొత్తపన్ను విధింపు ప్రతిపాదనలను పటుతరంగా సమర్థించుకున్నాడు. దేశఆర్థిక పుష్టత్వాన్ని పెంపొందజేయడానికి సుముఖంగాలేని పారిశ్రామికవేత్తలకు తీవ్రమైన హెచ్చరిక చేశాడు.

"దేశంలో ఉత్పత్తి తగ్గిపోవాలని నేను కోరడంలేదు. ఎక్కువ కావాలన్నదే నా హృదయపూర్వకమైన వాంఛ. వ్యాపార

(2 వ పేజీ చూడుడు)

పోలీసు కాల్పులు ఫలితంగా 13 గ్గురి మరణం, 98 మందికి గాయాలు

ఈ పరిస్థితుల్లో పరిపాలన సాగించడం సాధ్యంగాదని తివానా మంత్రివర్గ రాజీనామా

లాహోర్, మార్చి 4: పంజాబులో క్రొత్త మంత్రివర్గం ఏర్పడేదాకా, ప్రస్తుతం పరిపాలనా వ్యవహారాలను నిర్వహిస్తున్న అజమాయిషీ ప్రభుత్వంనుండి గూడా, పంజాబ్ ప్రధానిమాలిక్ ఖిజర్ హయ్యత్ ఖాన్ తివానా విరమించుకొంటూ తన రాజీనామాను, యివ్వాళ అర్ధరాత్రికి కొంచెం ముందుగా గవర్నరుకు అందజేశాడు. పరిపాలనా వ్యవహార నిర్వహణ విషయంలో, తన సహచరులైన ముస్లిమేతర మంత్రులు తనతో సహకరించ నిరాకరించడం ఫలితంగా రాజీనామా నివ్వవలసివచ్చిందిగా యీయన ప్రకటించాడు. "మార్చి 2 తే నామంత్రివర్గ రాజీనామాను గవర్నరుకు అందజేశాను. పంజాబులో క్రొత్త మంత్రివర్గం యేర్పడేదాకా నేను నా సహచర మంత్రులు పరిపాలనా బాధ్యతలను నిర్వహించడానికి ఒప్పుకొన్నాం. కాని పంజాబు పరిపాలనవిషయంలో తామికంతమాత్రము బాధ్యతవహించబోవడం లేదని నామంత్రులు యిప్పుడు తెలియజేశారు. అందుచేత లోతడ మేమిచ్చిన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని గవర్నరు తెలియజేయడం నా విధి. ప్రజాసేవలో నాకుతోడ్పడిన నాసహచర మంత్రులకు ప్రభుత్వోద్యోగులకు, ప్రజలకు నాధన్యవాదాలు! అని తన రాజీనామాను పురస్కరించుకొని తివానా ఒక ప్రకటన చేశాడు.

ఫీరోజ్‌ఖాన్ నూన్, సర్దార్ స్వర్ణ సింగ్, చౌదరి లాభిరాంసింగ్ (ముస్లిమేతర మంత్రులు) గారలు తమ రాజీనామాలను ప్రధానికి అందజేశారు. లాహోరునగరంలో యివ్వాళ జరిగిన అల్లర్లు, పోలీసుకాల్పులు తత్ఫలితంగా యేర్పడిన విషమస్థితి పీటికి తామెంత మాత్రము బాధ్యత వహించలేమని భావించడం చేతనే తాము రాజీనామా నివ్వవలసి వచ్చిందని తాము సంయుక్తంగా వెలువర్చిన ప్రకటనలో తెలియపర్చారు.

మామ్‌దోత్ నవాబు సంప్రతింపులు

నూతన మంత్రివర్గ నిర్మాణ బాధ్యత స్వీకరించిన ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్ (పంజాబ్ ముస్లిలీగ్ లెజిస్లేచరు పార్టీ నాయకుడు) లీగు అధ్యక్షుడు జిన్నాతో నిరంతర సంభాషణలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. నూతన మంత్రివర్గ నిర్మాణ కృషిలో, పంజాబులోని అల్ప సంఖ్యాక వర్గాల సహకారం కోసం ఇఫ్తికార్ హుస్సేన్ తంటాలు పడుతున్నట్లు గూడా తెలుస్తోంది.

లాహోరు పరిస్థితి

మంత్రివర్గ రాజీనామా ఫలితంగా లాహోరు నగరంలో యివ్వాళ సంభవించిన అల్లర్లలో 13 మంది మరణించారు. 98 మంది గాయపడ్డారు. వీరిలో బాదాపు

(2 వ పేజీ చూడుడు)

'మహాత్ముని కృషి ప్రశంసార్హమైనది'

గాంధిజీ మార్గమవలంబింప ఫజ్లుల్‌హక్ సంకల్పము

మైమెన్‌సింగు, మార్చి 3: "తూర్పు బంగాళాలో అల్లరులు జరిగిన ప్రాంతముల యందు మహాత్ముడు తన ప్రస్తుత సుహృద్భావ రాయబారములో చేయుచున్న పని వాస్తవంగ ప్రశంసార్హమైయున్నది. గాంధిమహాత్ముడు చేయుచున్నట్లే నేను గూడమిగిలియున్న నాజీవిత కాలమును హిందూ మహమ్మదీయసఖ్యత బోధించుటకై వినియోగింప నుద్దేశించుచున్నాను. ఇట్లు చేసినయెడల వంగదేశము వాస్తవంగా సుఖసంతము, సౌభాగ్యవంతము అగును అని బెంగాల్ మాజీ ప్రధాని ఏ. కే. ఫజ్లుల్‌హక్‌గారు నేడిచ్చిన ప్రకటించిరి. హక్‌గారు హైమచారులో గాంధిమహాత్ముని దర్శించి నిన్న యిచ్చటికి వచ్చిరి. స్థానిక న్యాయవాదుల సభలో యిష్టాగోష్ఠిగా చర్చలు జరిగినప్పుడు వారు పై విధముగా చెప్పిరి. అ. ప్రే.

లాహోరులో తిరిగి పోలీసుకాల్పులు

ఇద్దరి మరణం: 16 మందికి గాయాలు

లాహోరు, మార్చి 5: రాత్రి ప్రశాంతంగానే గడిచిపోయింది కాని ఈ రోజు సూర్యోదయంతో తిరిగి మతకలహాలు చెలరేగినవి. లాహోరు గేటువద్ద దొమ్మిబార్లను చెదరగొట్టడానికి పోలీసులు తుపాకులు పేల్చారు. 16 మంది గాయపడ్డారు. ఇద్దరు మరణించారు ఇవి ఈ ఉదయం 10 గంటలవరకు తెలిసిన వివరాలు. గాయపడినవారిని, మరణించిన వారిని మేయో ఆసుపత్రికి చెల్చారు.

నగరంలో వ్యాపారమంతా బంద్ అయింది. వాహనాలేవీ దిరగడంలేదు.

జిల్లామేజస్ట్రీటు ఉత్తర్వు

ప్రజాశాంతి రక్షణ శాసనంకింద 10 రోజులపాటు ఊరేగింపులు, ప్రదర్శనలు బహిరంగసమావేశాలు ఏవీ జరగకూడదని జిల్లామేజస్ట్రీటు ఉత్తర్వులు జారీచేశాడు. లాహోరు కార్పొరేషన్, కాంటోన్మెంటుమాన్యులలో ఎవరూ ఏ విధమైన ఆయుధాలను వెంట వుంచుకోకూడదు. మతకలహాలవల్ల హఠాత్తుగా అశాంతి ఏర్పడినందున ఈ ఉత్తర్వును అమలు పచరవలసిరావచ్చిందట.

కాంగ్రెసు కార్యవర్గసమావేశానికి రావలసిందిగా గాంధికి కృపలానీలేఖ

తనకార్యక్రమాన్ని మార్చుకొనజాలనని రాష్ట్రపతికి మహాత్ముని సమాధానం

కలకత్తా, మార్చి 4. కొద్దికాలము బీహారు పర్యటనమును ఆపి మార్చి 6 న ప్రారంభము కానున్న కాంగ్రెసు వర్కింగుకమిటీ సభకు విచ్చేయవలసినదని కోరుచు కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు ఆచార్యకృపాలనీగారు నిన్న మహాత్మునికి తంతివార్త నంపిరని నమ్మకముగా తెలియుచున్నది. ఈ సందర్భముననే ఢిల్లీ-సోదేపూరుల మధ్య టెలిఫోనుద్వారా సంభాషణలు జరిగెనని గూడ తెలియుచున్నది. ఐనప్పటికి గాంధిమహాత్ముడు తన బీహారు పర్యటన కార్యక్రమమును మార్చు అవకాశము లేదని సోదేపూరు ఆశ్రమము నందలి యునైటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి గావించినవిచారణవల్ల తెలియవచ్చెను.



ప్రార్థనసభలో మహాత్ముని ప్రకటన

కలకత్తా, మార్చి 4: "ఈ 6, తేదీన ఢిల్లీలో సమావేశము కానున్న కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభకు హాజరు కావలసినదని రాష్ట్రపతి కృపాలనీగారు నాకు జరూరు తంతివార్తనంపిరి. ఢిల్లీ వెళ్లుట నా ప్రస్తుత 'టూర్'లో లేకపోవుటచేత రాష్ట్రపతి కోర్కెను అంగీకరింపవీలుకాకపోయెను' అని మహాత్ముడు బీహారుకు బయలుదేరివెళ్లుటకు పూర్వము సోదేపూర్ ఆశ్రమములో జరిగిన ప్రార్థన సభలో ప్రకటించెను.

"ఇంత త్వరలో నేను కలకత్తావత్తునని అనుకొనలేదు. నవఖాలీలో నాపని పూర్తి కాలేదు. బీహారునుండి పిలుపువచ్చినది. ఈపిలుపును నిరాకరింప నేను సాహసించజాలకపోతిని. ఇట్లు నిరాకరించియుండిన యెడల నాజీవిత పరమావధిని వదలిపెట్టి యుండెడివాడను. నాకు హిందువులు మహమ్మదీయులు సమానులు వీరు హిందువులని, వారు మహమ్మదీయులని విచక్షణ నాకులేదు. ఈకారణముచేత పర్దీషులు వుండవలసిన తీరునలేవని విన్నప్పుడు వెంటనే బీహారుకు వెళ్ళనిశ్చయించితిని బీహారులో నాపని జయప్రదమగుగాక యని ప్రార్థించుటలో మీరు నాతో చేరవలసినది మీపనులు మీ ప్రార్థనకు అనుగుణముగా నున్న తర్వాత భగవంతుడు మీ ప్రార్థనల నాలించి, నాపని జయప్రదముగావించును. ఒక్కడనైన యెడల అల్పమానవుడనైన నా ప్రార్థన అంతపటస్థముగా నుండదు. మీరు నాతోకలసి ప్రార్థించిన యెడలను, మీరు మీ యిరుసహోదరులగు హరిజనుల ప్రతినిధులై యున్నయెడలను, యింతమంది హృదయపూర్వకముగా గావించు ప్రార్థనా పరిమాణము సూత్తరమైనదిగా నుండుటచేత సర్వశక్తి సంపన్నుడు భగవంతుడు దానిని నిరాకరింపడు అని మహాత్ముడనెను.

నవఖాలి పరిస్థితులు యిదివరకు కంటె బాగుపడినవి

కలకత్తా, మార్చి 4 గాంధిమహాత్ముడు నేటి సాయంకాలము 7-30 కు పంజాబు మెయిలులో కలకత్తానుండి వాయ్నా నగరమునకు బయలుదేరి వెళ్లెను

హైమచారు మండి మహాత్ముని తో ప్రయాణము చేసిన ఆయన కార్యదర్శి శ్రీ॥ నిర్మలకుమార్ బోసు, బీహారు విద్యాశాఖ మంత్రి సయ్యద్ మహమ్మద్‌గారి కార్యదర్శి ఎస్. ముస్తాఫాగారు మహాత్ముని తో పాట్నా వెళ్లిరి

సోదేపూరు ఖాదీపరిష్కాన్ వర్కర్లగు శ్రీతీశ్‌దాస్‌గుప్తా మున్నగు వారలు స్టేషనుకు వచ్చి మహాత్ముని సాగనంపిరి

తూర్పుబంగాళములో మూడుమాసములుండుటవల్ల అచ్చటి ప్రజలు లేమైన బాగుపడినవారనియడుగగా బాగుపడినవనియే తన స్వకీయాభిప్రాయమని, ఐనప్పటికి స్థితిగతులు నిజముగా బాగుపడినవా లేవా యను విషయము చెప్పవలసినదనగా నట్టి పడినవారని మహాత్ముడు యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి ప్రశ్నకు సమాధాన మొసంగుచు చెప్పెను.

పాట్నాలో మహాత్ముడు

పాట్నా, మార్చి 5 సెటఱ॥ 5-30 కు గాంధిమహాత్ముడు పాట్నాకు 12 మైళ్ళ తూర్పునమున్న పత్వాలో రైలుదిగెను అచ్చటినుండి కారులో మహాత్ముని మంత్రి శ్రీ॥ సయ్యద్ మహమ్మద్‌గారి యింటికి తీసికొనివెళ్లి పత్వాలో బీహారు ప్రధాన కార్యదర్శి, ఆర్థికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ॥ సయ్యద్ మహమ్మద్, ఆర్థికమంత్రి శ్రీ॥ అనుగ్రహనారాయణసింహాలు మున్నగు మంత్రులు మహాత్ముని ప్రత్యుద్ధానముగా స్వాగత మొసంగిరి

అ. ప్రే.

భారతప్రభుత్వం స్వతంత్ర వైదేశిక విధానాన్ని అనుసరిస్తుందని పండిట్ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4: భారతప్రభుత్వం స్వతంత్ర వైదేశిక విధానాన్ని అనుసరించుతుందనీ, అగ్రరాజ్యాల సహకారాన్ని అపేక్షిస్తూ వారి రాజకీయ ప్రాబల్య సంపాదనా వ్యూహాలకు మాత్రం దూరంగా ఉంటుందనీ భారతప్రభుత్వ వైదేశికశాఖా సభ్యుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆచార్యరంగా వేసిన ప్రశ్నకు సమాధానం చెపుతూ నేడు ఎసెంబ్లీలో ప్రకటించారు. భారతప్రభుత్వ వైదేశిక విధానం గురించి అమెరికను ప్రజలకు తెలియచెప్పటే వాషింగ్‌టన్‌లోని భారత రాయబారి విధియని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

వీలైనంత త్వరలో ఇరాన్‌లో ఇప్పటి ఏర్పాట్లకు స్వస్తిచెప్ప స్వతంత్ర భారత రాయబార కార్యాలయమును ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వము ప్రయత్నించునని కూడా నెహ్రూ పండితుడు ప్రకటించెను.

త్రింకోమలి రేవు అభివృద్ధి

బ్రిటిష్‌వారికొత్త సైనికవ్యూహం

లండన్, మార్చి 4: ఇప్పటినుంచి మొదలుకొని, 1948 జూన్ నెల (పరిపాలనాధికారాన్ని భారతీయులపరం జేయడానికి బ్రిటిషుప్రభుత్వం నిర్ణయించిన గడువు) వరకు త్రింకోమలి ఓడరేవును విస్తృతం జేయడానికి తగిన కార్యక్రమం అవలంబింపబడవచ్చని తెలుస్తోంది. సింహళ ద్వీపంలోని రేవుపట్టణాల్లోకల్లా త్రింకోమలి చాలా పెద్దది. ప్రపంచపుతటిలో అందమైన హార్బర్లలో త్రింకోమలి హార్బరు ఆరవది.

ఈ రేవును విస్తృతం జేయడానికి సంబంధించిన కార్యక్రమ వివరాలన్ని రహస్యంగా ఉంచబడినప్పటికి, యిక్కడ డాక్‌లను, వార్ఫులను, నిర్మిస్తారని, పెద్దపెద్ద ఓడలను మరమ్మతు చేయడానికి, వాటికి ఆశ్రయం కల్పించడానికి తగిన సౌకర్యాల కల్పిస్తారని తెలుస్తోంది.

ప్రస్తుతం యుద్ధనౌకలను మరమ్మతు చేయడానికి అవసరమైన సౌకర్యాలు త్రింకోమలివద్ద లేవు. యుద్ధంలో సింగపూరు పతనం ఫలితంగా యీ రేవు కొంత అభివృద్ధి పర్చబడినప్పటికి, ఓడలమరమ్మతుకు కావలసిన సౌకర్యాలు కల్పింపబడలేదు. కాని 12 పెద్ద నౌకా యానిట్లకు తగిన స్థావరం లభించేటట్లు యీ హార్బరు అభివృద్ధి పర్చబడింది.

బ్రిటన్ - ఫ్రాన్స్ ఒడంబడిక

డన్‌కర్క్, మార్చి 4: బ్రిటన్, ఫ్రాన్సుల పరస్పర సహాయ ఒడంబడిక మీద ఉభయదేశాల ప్రతినిధులు ఇవాళ అపరాహ్ణం డన్‌కర్క్‌లో సంతకాలు పెట్టారు. ఈ ఒడంబడిక 50 ఏళ్ల వరకూ అమలులో ఉంటుంది.

మాస్కో సమావేశానికివెళ్తూ ఎర్నెస్టు బెవిన్, ఒడంబడికమీద సంతకం చేయడానికి డన్‌కర్క్‌లో దిగాడు. ఫ్రాన్సు తరఫున జార్జిబిడాల్ట్, రేసే మాక్లీ, బ్రిటన్ తరఫున బెవిన్, డఫ్‌కూపర్ (ఫ్రాన్సులో ఉన్న బ్రిటిష్ రాయబారి) సంతకాలు చేశారు. ఫ్రాన్సుకు బ్రిటన్‌కు జరిగిన ఈ పరస్పరసహాయ ఒడంబడికను గురించి ఎర్నెస్టుబెవిన్, రేడియోలో ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు:

జర్మనీ కావించిన భయంకర పైశాచిక చర్యలవల్ల ఉభయదేశాలకు దారుణమైన ధన ప్రాణనష్టం కలిగింది. మళ్లీ ఇటువంటి దారుణ సంఘటన ఇక ముందెన్నడూ పునరావృత్తం కాకుండా చేయడానికి మేము కృతనిశ్చయులమై యున్నాము. శాంతి అనేది కేవలం ఒడంబడికలవల్ల వచ్చేదికాదు. శాంతికీ, నాగరకతకూ, అభివృద్ధికీ, మానవహృదయమే

(2 వ పేజీ చూడుడు)

భారతసమస్య చర్చ సందర్భంలో తమయెడ విశ్వాసం ప్రకటించమని ప్రభుత్వంపార్లమెంటును కోరవచ్చు

లండన్, మార్చి 4: "భారత సమస్య పట్ల తా నవలంబించ దలచిన నూతన విధానాన్ని నిర్వచిస్తూ ఫిబ్రవరి 20 వ తేదీన చేసిన ప్రకటనను ఆమోదించ వలసిందిగా బ్రిటిషు ప్రభుత్వం పార్లమెంటులో రేపు ప్రవేశపెట్ట నున్న ప్రతిపాదన, ప్రభుత్వం పట్ల తమ విశ్వాసాన్ని వెల్లడించమని పార్లమెంటు సభ్యులను కోరటం వినా వేరేమీ లేదు" అని రాయిటరు రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైట్ వ్రాస్తున్నాడు.

"ప్రభుత్వ ప్రతిపాదనకు తగినంత మెజారిటీ లభింప జేసేందుకుగాను, పార్లమెంటులోని లేబరు సభ్యులంతా రేపటి సమావేశానికి హాజరవాలని కోరుతూ, త్రైమాసిక యుక్తమైన విప్పును జారీ చేశారు. పార్లమెంటులో లేబరు సభ్యులు కన్సర్వేటివ్‌ల కన్నా రెండింతలు మెజారిటీగా ఉండడం చేత ఓటింగు ఫలితాన్ని గురించి వేరే చెప్ప నవసరంలేదు.

ప్రభుత్వ ప్రతిపాదనపట్ల చర్చలోనూ, డివిజన్‌లోనూ ప్రతిపక్షీయుల సంయుక్త, ప్రతిఘటన, మాజీ బ్రిటిషు ప్రధాని కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ నాయకత్వంక్రింద జరుగుతుంది. ప్రభుత్వ ప్రతిపాదనను సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రవేశపెడతాడు. ప్రభుత్వ ప్రతిపాదనలను నిరాకరిస్తూ, ప్రతిపక్ష నాయకుడు చర్చిల్ వెంటనే ప్రతిఘటనకు ఉపక్రమిస్తాడు. తన పేరుతోటి, ఆంథోనీ ఈడెన్, సర్ జాన్ ఆండర్సన్, ఆర్. ఎ. బట్లర్ విన్, టన్నన్, గాడ్‌ఫ్రే నికల్సన్, పేర్లతోటి కలిపి, ప్రభుత్వ ప్రతిపాదనకు చర్చిల్ ఒక సవరణను ప్రవేశపెడతాడు.

రెండురోజులపాటు కామన్సులో జరిగే చర్చను ప్రధాని అట్లీ జాగ్రత్తగా అనుసరిస్తాడని, చర్చకు సమాధానంగా ప్రభుత్వం తరపున సురు వారం నాడు సాయంత్రం ఉపన్యసిస్తాడని తెలుస్తోంది. బ్రిటిషు ప్రభుత్వరక్షణ శాఖామంత్రి ఎ. వి. అలెగ్జాండరు యీ రెండురోజుల చర్చలో యెప్పుడో ఒకసారి మాట్లాడుతాడు. ప్రభుత్వ ప్రతిపాదనను బలపరుస్తూ నాలుగవసభ్యుడేవైనా మాట్లాడాల్సి వస్తే, ఇండియా సహాయకార్యదర్శి ఆర్థర్ ఆండర్సన్ మాట్లాడతాడు. ప్రభుత్వ ప్రతిపాదనపై చేర్పాలు చేసిన నలుగురిలో యీయన ఒకడు.

రాజప్రతినిధి పదవినుండి బర్తరఫ్ చేయబడ్డ వేవెల్ భవిష్యత్ మెలా ఉంటుందో యింకా కొంతకాలంవరకు ఊహింపడానికి వీలుపడదని యిక్కడ ఆధికారిక లండన్ వర్గాలవారంటున్నారు. పోలీ, క్రొత్తవైస్రాయి వైకౌంటుమౌంటుబాటెన్, తన వైస్రాయి పదవి స్వీకరణకు సిద్ధమౌతున్నాడు. భారతదేశానికి సంబంధించిన వివిధవిషయాలతో పరచయం కల్గించుకోనేందుకుగాను యీయన రాత్రింబగళ్లు విసుగువిరామం లేకుండా ఇండియాకార్యాలయంలోనే ఎక్కువకాలం వ్యయపరుస్తున్నాడు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ ఫాల్గున శు॥ చతుర్దశి 1947 సం॥ మార్చి 6 గురువారం

సూర్యుడు ఉ॥10-59 సూర్య సా॥ 5-3 రాత్రి 7-24 కు.

శుక్రుడు సూర్యుడు మార్చి 7 శుక్రవారం సూ॥ ఉదయం ప 8-43 సూర్య సా॥3-38 వర్జ్యం రా॥ 10-31 ల 12-6 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ ఫాల్గున శు॥ చతుర్దశి గురువారము

బ్రిటన్-ఫ్రాన్స్ ఒడంబడిక

"ఫ్రాన్సు నిరాధారముగ, ఏకాకిగలేదు. సువిశాల సామ్రాజ్యము ఫ్రాన్సు అండను ఉన్నది. సప్తసముద్రములపై సంపూర్ణ ఆధిపత్యము కలిగి, నాజీసేనల ప్రతిఘటించుచున్న బ్రిటిషు సామ్రాజ్యముతో ఫ్రెంచి సామ్రాజ్యము చేరిపోవచ్చును. మనశత్రువుల హతమార్చుటకు అవసరమైనట్టి సాధన సంపత్తి ప్రపంచమున కలదు. ఆ సాధనసంపత్తి మనకు లభింపగల సుదినము రాగలదు. ఫ్రాన్స్ తిరిగి తన వెనుకటి ఔన్నత్యమును, అధికారమును, స్థాయిని పొందగలదు." అని 1940 వ సంవత్సరము జూన్ 18 వ తేదీన జనరల్ డిగాల్ ఫ్రెంచిప్రజలకుపిచ్చరించెను. అంతకు రెండురోజుల క్రితము జూన్ 16 వ తేదీన విన్‌స్టన్ చర్చిల్ బ్రిటన్ ఫ్రాన్సులు భిన్నరాజ్యములుగ వర్ధిల్లక ఏకరాజ్యముగ ఏర్పడి ప్రపంచ నాయకత్వమును పొందవచ్చునని సూచించెను. బ్రిటన్, ఫ్రాన్సుదేశముల సమితి నొకదానిని ఏర్పాటు చేయుట అత్యవసరమని పిచ్చరించిరి. చర్చిల్, డిగాల్ సూచనలు ఒకరూపమును దాల్చలేదు. వారి ఆశలు సఫలము కాలేదు. కాని బ్రిటిష్ ఫ్రెంచిరాజకీయ వేత్తలు ఈ సూచనల విస్మరించియుండలేదు. ద్వితీయ ప్రపంచసంగ్రామము ముగిసిన తరువాత ఫ్రాన్సుమాజీ ప్రధాని పాల్ రేనాడ్ ఫ్రాన్స్ - బ్రిటన్ సమితిస్థాపనమునుగురించి ఉభయ దేశముల రాజ్యాంగవేత్తలు శ్రద్ధగ విచారింపవలసినదని సూచించిరి. వీరి సూచనకు బ్రిటిష్ రాజకీయ వేత్తలు అంత సుముఖముగ లేకుండిరి. సమితి నిర్మాణము సాధ్యముగాదని, అవసరములేదని కొందరు అభిప్రాయపడిరి. పరస్పర సహకార, సహాయ ఒడంబడిక చాలునని వీరు వాదించియుండిరి.

గత సంవత్సరము బ్రిటిషు కార్మికపక్ష కార్యవర్గ అధ్యక్షుడు హెరాల్డ్ లాస్కీ ఫ్రెంచి బోల్షివిస్టులమహాసభలో ప్రసంగించుచు ఈ వాదమునే బలపరచిరి. అంతర్జాతీయ వ్యవహారములందు, ప్రధానముగ యూరపు రాజకీయములందు బ్రిటన్ ఫ్రాన్సులు కలసి మెలసి వ్యవహరించవలసియుండునని, ఒకే విధానమును అనుసరింపవలసి యుండునని తెలిపిరి. బ్రిటిష్ ఫ్రెంచి రాజకీయ వేత్తలలో అత్యధిక సంఖ్యాకులు ఇదే అభిప్రాయమును కలిగియుండిరి. కనుకనే తాత్కాలిక ఫ్రెంచి ప్రభుత్వ ప్రధానిగ లియాన్ బ్లుం బ్రిటన్-ఫ్రాన్సు ఒడంబడికవిషయమై వెంటనే బ్రిటిష్ ప్రభుత్వముతో సంప్రతింపులు జరిపి, లాంఛనము లన్నింటిని పూర్తి చేసిరి. బ్లుంకృషి ఫలించి, మొన్నను డన్‌కర్క్‌లో బ్రిటన్, ఫ్రాన్స్ ఒడంబడికపై సంతకములు జరిగినవి. మాస్కో సమావేశమునకు పోవుచు బ్రిటిష్ విదేశాంగమంత్రి ఏర్నెస్ట్ బెవిన్ ఈ ఒడంబడిక పత్రముపై సంతకము చేయుటకు డన్‌కర్క్‌లో ఒకరోజు ఆగి ఒడంబడిక పని పూర్తిచేసుకొనెను.

మాస్కోలో జరుగు విదేశాంగమంత్రుల సమావేశమున జర్మనీభవిష్యత్తు విషయమై చర్చ జరుగును. ఇప్పటికీ అగ్రరాజ్య చతుష్టయము మధ్య జర్మనీ విషయము నసమాధానము కుదిరియుండలేదు. ఈ ఒడంబడిక వల్ల బ్రిటన్ ఫ్రాన్స్‌లకుమాత్రము సమాధానము కుదిరినది. అంతేగాక మాస్కో సమావేశమున అనేక విషయములలో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికామంత్రులు కలసి వ్యవహరింప వీలగును. రష్యా ఇట్టిఏర్పాటును హర్షింపదు. ఇందుకు సమ్మతింపదు. లోగడ ఇట్టి ఒడంబడికగురించి చర్చలు జరిగినప్పుడు రష్యాకు ప్రతికూలముగ పాశ్చాత్యదేశములో ఒక కూటమిని ఏర్పాటుచేయుచున్నవని నిందించెను.

బ్రిటన్, ఫ్రాన్సుదేశములు కలసి వ్యవహరించినది, యూరపు వ్యవహారములందు, బ్రిటన్‌కు గాని, ఫ్రాన్స్‌కుగాని, ప్రముఖస్థానము లభింపదు. బ్రిటన్‌కు యూరపువ్యవహారములందు ప్రమేయమే ఉండదు. ఉభయప్రభుత్వములు నిజస్థితిని గ్రహించియే ఇట్టి ఒడంబడికను చేసుకొనెను. కాని ఇట్టి ఒడంబడికలు ప్రపంచశాంతి స్థాపనకు దోహదము చేయునా? మిత్రరాజ్యసమితి కార్యక్రమమునకు అవరోధములు కలిగింపవా? ప్రపంచమున ఏప్రాంతమునందైనను దురాక్రమణగాని, శాంతిభంగముగాని కలిగిన చర్యతీసుకొనుటకు భద్రతామండలి, ప్రపంచరాజ్య సమితి యుండగ ఇట్టి ప్రత్యేకఒడంబడికలు ఎందుకో? సోవియట్ ప్రభుత్వమిట్టి ప్రశ్నలనే అడిగియుండెను. కాని ఇట్టి ప్రశ్నలకు సమాధాన మొసగక, అన్ని రాజ్యములు వేరువేరుగ, తమ యవసరముల ప్రయోజనముల కనుగుణముగ ఒడంబడికలను చేసుకొనుచునే యున్నవి. ఇట్టి ప్రాంతీయ ఒడంబడికలు నిరుపయోగమని గతమూడు దశాబ్దముల చరిత్ర స్పష్టము చేసినది

ఒడంబడిక పూర్తియైన తరువాత బ్రిటిషు విదేశాంగ మంత్రి బెవిన్ శాంతి, మానవుల హృదయములనుండి ఉత్పన్నము కానలెనేగాని, ఇట్టి ఒడంబడికలవలన ఏర్పడదని ప్రకటించిరి. ఇట్టి ఒడంబడికలు శాంతిస్థాపనకు దోహదము చేయకపోవచ్చును గాని సంగ్రామహేతువులు మాత్రము కావచ్చును. రష్యాఆందోళన కిదే కారణము కావచ్చును.

పెషావరులో అల్లర్లు

పెషావరు, మార్చి 4: పెషావరు కాంటోన్మెంటులో జరిగిన బయలుదేరదీసినందుకు 30 మంది కాలేజి విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. పెషావర్‌లోని న్యాయస్థానాల రోడుపై పికెటింగ్ చేసినందుకు 80 మందిని అరెస్టుచేశారు. ఈ పికెటింగు చేసిన ముఠాలో ముస్లిం లీగ్ నేతలతో గూడ్సుగూడా ఉన్నారు. సివిల్ ప్రభుత్వ కార్యాలయంలో ప్రవేశించి, నిరసన నినాదాలు చేయడం ప్రారంభించారు. బారావు 500 మంది డిప్యూటి కమిషనర్ బోర్డుపై కార్యాలయంపై నిరసన పతాకము ప్రతిష్ఠించారు. దీనిని తిరగవేసి పోలీసులు లాఠీ చేశారు.

మార్దాన్‌లో యిద్దరు ఒక ఊరేగింపు జరగకుండేందుకు, శాంతిభంగంలో పోలీసులు 30 మందిని కస్టడీలో పెట్టారు.

ఆర్థికమంత్రి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

లాభాలపై విధించిన ప్రత్యేకపన్ను దేశానికి అపకారదాయకమని ఎవరైనా రుజువు చేసి వచ్చితే బుద్ధిపూర్వకంగా దాన్ని ఉపసంహరిస్తాను. యుద్ధసమయంలో చేసిన విపరీత లాభాలలో ఈ స్వల్ప భాగాన్ని ప్రభుత్వానికి ఇవ్వడానికి నిరాకరించినంతమాత్రాన నేను దీన్ని తీసివేయబోవడంలేదు. (హర్షధ్వానాలు)

ఈ బిల్లులను సెలెక్టుకమిటీఎదుట పెట్టవలసిందని నా అంతట నేనే ఒక ప్రతిపాదన చేయబోతున్నాను. దేశంపైనా, శాసనసభ్యులపైనా బలవంతాన ఈ ప్రతిపాదనలను రుద్దబోవడంలేదని స్పష్టపరిచేవున్నాను. ఐతే మన అవసరాలకు సరిపోయే సదుపాయాలను సూచించవలసిందని కూడా సభ్యులను కోరుతున్నాను.

ఈ పరిస్థితిలో మాకు సహాయపడవలసిందని పారిశ్రామిక మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వారు సహాయపడడానికి నిరాకరించడం నిజంగా దురదృష్టమే అనిపించుకుంటుంది. ప్రైవేటు పరిశ్రమలను నాశనంచేయవలెననే దురుద్దేశ మేమీ మాకు లేదు. దేశంలో పారిశ్రామికాభ్యున్నతి సాధించడానికి అందరిసహాయం, సాంకేతికనైపుణ్యం, అనుభవం కావాలి, భారతదేశం పారిశ్రామికాభివృద్ధిని సాధించితీరుతుంది. స్వల్పకాలంలో సోవియట్‌రష్యా పారిశ్రామికాభ్యున్నతిని సాధించగా, భారతదేశం ఎందుకు సాధించలేదు?

(హర్షధ్వానాలు)

ప్రైవేటు వ్యాపారస్థులు మాకు సహాయపడకపోతే, ఈపనిని తదితర పద్ధతుల ద్వారా సాధించడానికి మేము పూనుకోవలసివస్తుంది.

వ్యాపారలాభాలపై నాల్గోవంతుపన్ను విధించినట్లయితే, ఉత్పత్తి తగ్గిపోతుందని భయపడుతున్నారు. ఈపన్ను ఒక్కసంవత్సరానికి మాత్రమే అమలులో వుంటుందని సమాధానం చెబుతున్నాను. కాబట్టి వచ్చేసంవత్సరం ఉత్పత్తిపెరుగుతుందనుకొంటున్నవారు దురభిప్రాయపడుతున్నారన్నమాట. ఈ సంవత్సరంలో జరిగిన ఉత్పత్తికి ఈ పన్ను వర్తించదన్నమాట.

ఈసంవత్సరం అదనపు లాభాలపన్నును తొలగించివేసినప్పుడు ఇప్పుడప్పుడే ఈ పన్నును తీసివేయడం మంచిదికాదేమోనని అనుకున్నాము. నేను పదవిని స్వీకరించినప్పటినుంచీ ఈ సమస్యను గురించి శ్రద్ధగా ఆలోచిస్తూవచ్చాను. అదనపు లాభాలపన్నును వేయడం ఏ మాత్రం సమర్థనీయమైన విషయంకాదని విశ్వసించాను. ఈ పరిస్థితులలో అదనపు లాభాల పన్నును తిరిగి విధించనైనా విధించాలి, లేదా ధర్మము, న్యాయమూ అయిన మరొకమార్గాన్నైనా అనుసరించాలి అని తోచింది. అందువల్లనే నీ పద్ధతి అవలంబించాను.

ఈ విషయంగా వ్యాపారలాభాలపై పన్ను విధిస్తే కొత్తపరిశ్రమ లేపిరాదని కొందరు ఆక్షేపణ తెలుపుతున్నారు. ఈ ఆక్షేపణకు అర్థంలేదు. ఇకముందువచ్చేకొత్త పరిశ్రమలకు ఈ పన్ను వర్తించదనే విషయం మరువకూడదు. సెలెక్టు కమిటీవారు పరిశీలించేటప్పుడు వ్యాపార లాభాల పన్నుకు పెట్టిన పరిమితిని ఎక్కువ చేయడాన్ని గురించి ఆలోచిస్తాను.

పారిశ్రామిక వేత్తలు తమ లాభాలలో కొంతభాగాన్ని ప్రభుత్వానికి ఎందుకు ఇవ్వకూడదు? నేడు ఆ స్థితిలేదు బాగా పెరిగిపోయిందంటే దేశంలో ప్రజలు పడినబాధలే కారణం. (వినండి, వినండి) కాబట్టి అదనపు లాభాలలో కొంతభాగాన్ని తీసుకోడానికి ప్రభుత్వానికి హక్కువున్నది. పైగా, ఈ ప్రతిపాదనలలో మధ్య తరగతుల ప్రజలపై ఏవిధమైన భారం పడకుండానే చూశాను.

ప్రస్తుతం జరుగుతున్న సంవత్సరంలో 280 కోట్ల రూపాయలవరకూ మూలధనం పరిశ్రమలకు వచ్చినవి. ప్రభుత్వం ఇందులో 210 కోట్ల 56 లక్షలకు అనుమతి ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వం కొత్తపన్నుకింద 2½ కోట్ల రూపాయలను వసూలు చేయదలచినంత మాత్రాన పరిశ్రమలలో పెట్టుబడి తగ్గుతుందని ఎవరు సంకెమీద చెయివేసి చెప్పగలరు? ఇప్పటివరకూ భాగ్యవంతులు పెట్టిన లాభాలలో కొంతభాగం లగ్గిపోతేయేమిటవా? స్వరూపమే కాపచ్చు. అంతమాత్రంచేత పరిశ్రమలే ఎలా దెబ్బతినగలవు? నేను ఈ విధమైన ప్రతికూల ప్రచారానికి లొంగేవాణ్ణికాను. దేశక్షేమం కోసం ఏది ధర్మమని తోస్తుందో అదిచేసి తీరుతాను. అందుగాని ఈ నిర్బంధాలకు బెదిరికి దుష్ప్రచారానికి తలబగ్గను (హర్షధ్వానాలు)

కొత్త పన్నులు విధించదలచినందుకు ఆక్షేపణగా 'స్టాక్ ఎక్స్ఛేంజి మార్కెట్లను మూసివేశారనే వర్తమానం విని నేను ఆశ్చర్యపడినవాణ్ణి నాను. ఈ స్టాక్ ఎక్స్ఛేంజీలు ఏమిటి? ఇవి ఎందుకు ఇలా ప్రవర్తించాలి అని ప్రశ్నిస్తున్నాను. దేశంలో అలజడి కలుగజేయడానికి ఇవి ఇలా ప్రవర్తించడంలో ఆశ్చర్యమేమిటి? గవర్నమెంటు సెక్యూరిటీలపై వడ్డీరేటు తగ్గిస్తామంటే సమ్మె సాగిస్తామనడంలో ఎంతఅర్థ మున్నదో పారిశ్రామిక లాభాలపై పన్ను విధిస్తే స్టాక్ ఎక్స్ఛేంజీ మార్కెట్లు సమ్మె చేయడంలోనూ అంతే అర్థంవున్నది.

స్టాక్ ఎక్స్ఛేంజీపై అధ్వర్యం వహించేవారు ఎలాంటి ప్రతిబంధకాలు కలిగిస్తారో గమనించి జాగ్రత్త పడడం అవసరమని శాసనసభ్యులకు హెచ్చరికచేస్తున్నాను. యావద్భారతదేశం పైతమ ఆర్థికనిరంకుత్వాన్ని తమ చేతులలోనే వుంచుకోవాలన్నది వీరి వాంఛ. ఈ శాసనసభలో ఒక్క సభ్యుడు కూడా వీరి చర్యను బలపరచడని విశ్వసిస్తున్నాను.

ప్రభుత్వానికి సహాయపడ వలసిన బాధ్యత ప్రముఖ పారిశ్రామిక వేత్తలందరిపైనా వున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను.

దేశరక్షణార్థయం ఎక్కువగావున్నందుకు నేను సంతోషించడం లేదని చెబుతునే వున్నాను. కొన్ని కారణాల వల్ల సైన్యోద్యోగ కార్యక్రమం సక్రమంగా సాగనందుకు నేను ఆశాభంగాన్ని కనబరుస్తున్నాను.

దేశ ఆర్థిక జీవితాన్ని గురించి సాంత ఆస్తినిగురించి, ధనికవాద, జమీందారీ విధానాలను గురించి మాకుండే భావాలు మాకువున్నవి. ప్రపంచమే నేడు మారిపోతున్నది; అందులో భారతదేశం మరీ వేగంగా మారిపోతున్నది. అందువల్ల మన మందరమూ నూత్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాలి. భారతదేశ ప్రజాబాహుళ్యపుక్షేమంకోసం అందుకొంత త్యాగం—అది త్యాగమే అయితే—చేయకతప్పదు. శాసనసభ సమావేశం తిరిగి లేపటికి వాయిదాపడింది.

బ్రిటన్-ఫ్రాన్స్ ఒడంబడిక

(1 వ పేజీ తరువాయి)

జన్మస్థానం. పునర్జీవితమై నూతన జన్మనందిన మీ దేశముయొక్క ఆశయ లక్ష్యాలను హావభావములను అవగాహన చేసుకోడానికిన్నీ, మనలో ఒకరిమీద ఒకరికి ఎటువంటి అపోహలు కలుగకుండా ఉభయదేశాల మధ్యనేర్పడిన మైత్రిని సంరక్షించడానికిన్నీ, మేము యావచ్ఛక్తితోనూ పాటుపడతామని నూతన సోవియట్ బ్రిటన్, తరఫున నేను వాగ్దానం చేస్తున్నాను.

ఈ ప్రయత్న పశ్చిమరాజ్యకూటమిని స్థాపించడానికి కాదనీ, యావత్ప్రపంచ శాంతిరక్షణకు ఈ ఒడంబడిక తోడ్పడుతుందనీ రష్యా గుర్తించగలదని నేను భావిస్తున్నాను"

ఒడంబడిక పూర్తిపాఠం ఇప్పుడు ప్రకటించబడింది.

రష్యాతో ఫ్రాన్సు బ్రిటన్లుచేసుకున్న సహాయ ఒడంబడికలను దృష్టిలో ఉంచుకొని ఈ ఒడంబడిక తయారుచేయబడిందని ఉపోద్ఘాతంలో వ్రాశారు.

పంజాబ్‌లో పోలీసు కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

అరవైమందిని అస్పత్రిలోచేర్చారు. ప్రదర్శనలు జరుపుతున్న ప్రజాసమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు అనేకసార్లు లాఠీచార్జీలు, కాల్పులు సాగించారు. పంజాబులో దేశ్భక్తులయిన మంత్రివర్గం పట్ల తమ నిరసన తెలపడానికై హిందువులు, సిఖ్కులు ప్రదర్శనలు ప్రారంభించారు. కాని మధ్యాహ్నానికి యీ ప్రదర్శనలు మత కలహాలుగా మారిపోయి, తర్వాతిరంగా కొంతమంది మరణించడం, పలువురు గాయపడడం సంభవించింది. పరిస్థితిని అదుపులో పెట్టేందుకుగాను, మిలిటరీ రప్పించబడింది. రాత్రి 8 గంటలనుంచి ఉదయం 7 గంటలవరకు కర్ఫ్యూ అమలుపర్చబడింది.

ఇవ్వాళ ఉదయం, హిందూ సిఖ్కు విద్యార్థులకు, పోలీసులకు మధ్య చిన్న సంఘర్షణ జరిగింది. విద్యార్థులు ఇటుక రాళ్లను విసిరారు. దానితో పోలీసులు కాల్పులు ప్రారంభించారు. 30 మంది పోలీసులు గాయపడ్డట్లు తెలుస్తోంది. నగరంలోపలుప్రదేశాలలో యి వ్వాళ ప్రదర్శనలు జరిపారు. హిందూ సిఖ్కు సంయుక్తంగా జరిపిన నొకదాన్ని అనార్కలివద్ద కొంతసేపు అధికారులునిలిపారు. కాని హిందూ సిఖ్కు నాయకులకు అధికారులకు మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణల ఫలితంగా యీ ఊరేగింపు సాగిపోవడానికి అధికారులు అనుమతించారు.

ఈ ఊరేగింపు మెయిన్ రోడ్డు కొంతసేపు విద్యాసంబంధి ఆడిమ్మట శాసనసభా సమక్షంలో ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించి నడిపిన భీమ్‌సేన్ సాచార్ సలహాపిమ్మట ప్రదర్శన శాంతంగా ముగిసిపోయింది.

చేరికట్టివద్ద జరిపిన ప్రదర్శన మతకలహం క్రింద పరిణమించింది. సాయంత్రం 4 గంటలకు పోలీసులు కాల్పులుజరిపారు. తరువాత యీ మత కలహాలు పెరిగి గోటువరకుగూడా వ్యాపించింది. మొత్తం యీ రెండు సంఘర్షణలలోను గాయపడిన 30 మందినిహాస్పటల్‌లో చేర్చారు. డి. వి. వి. కాలేజి ఎదుట జరిపిన కాల్పులలో ఒక విద్యార్థి మరణించాడు.

కర్ఫ్యూ ఉత్తర్వులు అమలుజరపడంతో మొత్తమీద పరిస్థితి కొంతవరకు కుదుటబడింది. భీమ్‌సేన్, సాచార్ గవర్నరును కలుసుకొని హిందూ సిఖ్కు ప్రదర్శనలు విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు అమలుపరించిన పద్ధతులపట్ల, విద్యార్థులపై జరిపిన కాల్పులపట్ల తన అసమ్మతిని తెలియజేశాడు.

మదరాస్ అసెంబ్లీ

బడెటుపై మూడవరోజు చర్చ

మద్రాసు, మార్చి 5: ప్రశ్నల కాలానంతరము మద్రాసుఅసెంబ్లీలో బడ్జటుపై చర్చను నేడు కుమారరాజా సర్ ముత్తయ్యచెట్టియారుగారు ప్రారంభించిరి. భారతదేశ క్లిష్టపరిస్థితులలో రాష్ట్రప్రభుత్వము సుస్థిరమై యుండవలెననియు, దేశములో శాంతి నెలకొనుటకు ఇది అవసరమనియు చెప్పిరి. 18 మాసములలో స్వరాజ్యము వచ్చుటకు ఈ సభలోని ప్రభుత్వపక్షము ప్రతిపక్షమువారు సహకార మొనర్పవలెననిరి. ప్రధానమంత్రిగారి బడ్జటులోని ఉపసంహారవాక్యములు ప్రశంసనీయముగనున్నవని శ్లాఘించిరి. అస్వయిజర్ల ప్రభుత్వమువారు పిరికితనముతో ప్రజాద్రవ్యమును వెచ్చించలేక నిలవచేసిరనియు, దేశనిర్మాణకార్యమునకు వారు వినియోగించియుండవలెననిరి. మద్రాసుప్రభుత్వనిర్మాణ కార్యమునుగూర్చి విమర్శించుచు వారి ఆదర్శములు గొప్పవి కావచ్చునని రి.

క్రిందటిసారి బుణములు మధ్యవర్తుల సహాయములేనిచే పూర్తికాలేదనియు, ఈ రహస్యము ప్రభుత్వము చెప్పవలెననియు, ప్రభుత్వకార్యములు ప్రజాశ్రేయమున కవునా కాదా, అనునది మార్కెటులో లభించు బుణములవల్ల అర్థముగాగలదనిరి.

ఈ విషయములో ప్రజలకు ఉన్న మర్మములు చెప్పిన ప్రజలు సహాయము చెయ్యగలరనియు, కొత్తపన్నులు వెయ్యకుండా ఉండవచ్చుననియు చెప్పిరి. భూమిపన్ను 100 కి 50 వంతు తగ్గించుటయని కాంగ్రెసువారు చెప్పి ఇప్పుడు వ్యవసాయాదాయపు పన్ను యెందుకు వెయ్యవలెనని అడిగిరి. జమీందారీ రైతుల బాధానివారణకు ప్రధాని యావజ్జీవమును అర్పించినారనియు రైతుస్వరాజ్యప్రాంతములగూడా ప్రధాని ఉద్ధరించవలెనని ప్రార్థించిరి. ఒక ఎంక్వయిరి జరిపించి జమీందారు, మిరాసీదారు, రైతులకు రావలసిన ఆదాయ నిష్పత్తిని నిర్ణయించవలెననిరి. జమీందారులు జమీందారీల రద్దుకు తహతహపడుచున్నారనియు, వారు సహేతుకమైన పరిహారము నిప్పించవలెననిరి. పరిహార మిచ్చుటకు ధన మెక్కడివనియు అందువల్ల ఆదాయభాగముల ఖండితముగా నిర్ణయించుమనిరి.

డా॥ సుబ్బరాయన్: పెన్షన్లు ఇప్పించాలి.

సర్ ముత్తయ్య చెట్టియారు పెన్షన్లకైనగూడ డబ్బు యెక్కడిదనిరి. అనంతరము పరిశ్రమల జాతీయమునర్చుటను గూర్చి చెప్పుచు రాష్ట్రప్రభుత్వమీ విషయమై బాధపడవలదనిరి. ఇండస్ట్రియల్ కార్పొరేషనులో అధికారులకు గూడా స్థానములేనిచో అది పనిచెయ్యదని వాదించిరి. కాంగ్రెసుపార్టీవారు ప్రజల దగ్గరకు వెళ్లి ఈ కార్యక్రమమును మార్చవలెననిరి.

గోపాలరెడ్డిగారు:—మీరు ప్రక్రియ చెప్పండి.

సర్ ముత్తయ్యచెట్టి:—ప్రక్రియలతో మాకు పనిలేదు. విమర్శయే మా పని. మమ్మల్ని అధికారస్థానములలో కూర్చాబెట్టినమేము చెయ్యగలము(నవ్వు). మాచుగ్గర రహస్యములు లేవు. మేము బాచుకొనము సమయము వచ్చిన మేము గూడా ట్రెజరీ బెంచీ పైకిరాగలము.

అన్వార్ సాహెబ్:—ముస్లిం లీగు ఇటుప్రక్క నుంచి అటుప్రక్కకు మారదని నా అభిప్రాయం. (నవ్వు)

సర్ ముత్తయ్యచెట్టి:—అన్వార్ గారి చమత్కారము అంత పట్టించుకొనవలసినది కాదు. అధికారమునందున్న వారే ప్రజల కష్టనష్టముల గుర్తించి పరిష్కార మార్గముల ఆలోచించ బాధ్యత గలిగి యున్నారనియు, లోట్లను చూపించుట ప్రతిపక్ష కర్తవ్యమనిరి.

పెరియస్వామిగారు బడ్జటును బలపరచుచూ అంటిలి, ప్రజాహిత కార్యక్రమ సరళిని ప్రశంసించిరి.

మహబూబు అలి బేగు గారు, స్థిరమైన మంత్రివర్గం ఉండడం రాష్ట్రానికి క్షేమకరమనిరి. కాంగ్రెసుపార్టీ వివాదాలనూర్చి బహిరంగంగా చెప్పుకుంటుంటే, మంత్రివర్గం మారిపోతుందనుకుంటు వుంటే ప్రతికూల పక్షంవారు ఏమి విమర్శించి ఏమి ప్రయోజనము. అధికారంలోనున్న పార్టీకి ప్రజారక్షణ బాధ్యత గలదు. కాని అధికారం వినియోగించి ప్రతికూల పక్షంవారి స్వాతంత్ర్యాన్ని అణచివేయకూడదు. అందరిని ఒకేలాగ చూడవలసే డెమొక్రసీ సాంప్రదాయం. 1948 జూను తరువాత బ్రిటిషు అధికారం పోతుందని ప్రకటింపబడింది. ఆవిషయం గమనించి అందుకనుగుణ్యంగా బడ్జటు ఏర్పాటు చేయగలి. అల్పసంఖ్యావర్గాలహక్కులు రక్షించాలి. ఈ బడ్జటులో అటువంటి సూచనలేమి లేవు. ఈ మంత్రులుగాని రాబోయే మంత్రులుగాని నేటినుండి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చేలోగా మనం స్వపరిపాలనకు సమర్థులమని రుజువు చేయాలి. అల్పసంఖ్యావర్గాలకు హామీయివ్వాలి. 1921 లో కాంగ్రెసువారు కదురులే శిరంగులవలె పోయి ఇంగ్లాండులోని మిల్లులను పడగొట్టి మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెడతాయనిరి. కొంతవరకు ఆ విధంగా జయమొందిరి. కాని యీకాలంలో యంత్రాలద్వారా కోట్లకొలది గజాలు ఉత్పత్తి చేయ వీలున్నపుడు యీ మందగతి ఉత్పత్తినిపట్టి ప్రాకులాడుట శ్రేయస్కరమా, లాభకరమా అని సంశయమగు చున్నది. సహకార ఉత్పత్తిసంఘాలు తప్పక వర్తకులకు నష్టం కలిగిస్తాయనిరి. సెకండరీ విద్య కూడా నిర్బంధం చేయాలి. ప్రైమరీ విద్య మాత్రం నిర్బంధించిన చాలదు. విద్యావిధానమునందు ముస్లిములను సంప్రదించాలని సూచించిరి. సభవారు ఫలహారములకు లేచిరి.

ఆర్థిక ప్రమాద నివారణ

చైనా ప్రభుత్వ ప్రయత్నాలు

నాంకింగ్, మార్చి 4: చైనాప్రభుత్వం నేడు ఆర్థిక సంఘంలో (సుప్రీమ్ ఎకనమిక్ కౌన్సిలు) 10 నుంచి 20 మందిదాకా కొత్త సభ్యులనుచేర్చి కౌన్సిలును పునర్నిర్మించడానికిన్నీ, 9 మంది సభ్యులతో కూడిన ధరల నిర్ణయసంఘాన్ని ఏర్పాటు చేయడానికిన్నీ నిశ్చయించింది.

ఇటీవల జారీచేసిన ఆర్థిక శాసనాలను అతుంరాలా అనులుజరపాలని, చాంగ్ కై షేక్ మంత్రివర్గానికి చెప్పాడు. గవర్నమెంటు తాలూకు డిపార్టుమెంటు లన్నింటినీ వెనకటికంటె జాగ్రత్తగా సామర్థ్యంతో నిర్వహించవలెనని, హితబోధ చేశాడు.

'ఎకనమిక్ కౌన్సిలు' ఇకమీదట 'నేషనల్ ఎకనమిక్ కౌన్సిలు' అనే పేరుతో వ్యవహరింపబడుతుంది. దీనికి జనరలిస్సిమో అధ్యక్షుడుగా ఉంటాడు. ఉపప్రధాని వాంగ్ వెంగ్ హాంకో ధరల నిర్ణయ సంఘానికి అధ్యక్షుడుగా ఉంటాడు.

ఇటీవల జారీచేసిన ఆర్థిక శాసనాలను, ఏర్పాటుచేసిన కంట్రోళ్లను నిష్కర్షగా అనులుజరపడమే వాంగ్ వెంగ్ హాంకో నిర్వహించవలసిన ప్రధాన కార్యం.

డిఫెన్సు కౌన్సిలు ఆమోదానికి దాఖలుచేయబడిన ఒక ప్రతిపాదన ప్రకారం, విదేశ ద్రవ్యమానంలో వైనా దేశీయులు పరదేశాలలో నిలవచేసుకొని ఉన్న డబ్బులో నూరింట 20 పాళ్ళు మాత్రమే వారికి స్వోపయోగార్థం విడుదలచేయబడుతుంది; 40 పాళ్ళు పేటెంటైన ప్రభుత్వ బాండ్లు తప్పని సరిగా కొనుక్కోవలసి ఉంటుంది; మిగతా 20 పాళ్ళు కొంతకాలంవరకూ వినియోగించుకోడానికి నిలుపుడు.

బర్మాలో రాజ్యాంగ పరిషత్తు

ఎన్నికలకు అభ్యర్థుల నామినేషన్

రంగూను, మార్చి 4: ఫాసిస్టు వ్యతిరేక పక్షంవారు వివిధ నియోజక వర్గాలలోనూ రాజ్యాంగపరిషత్తు ఎన్నికలకు తమ అభ్యర్థులను నామినేటు చేశారు. ఆంగ్ సాన్, పశ్చిమ రంగూను నియోజక వర్గానికి అభ్యర్థిగా నిలబడతాడు. యు. టిన్ టూట్ హెంజాడా జిల్లాలో పోటీచేస్తాడు. కార్యవర్గ సభ్యులందరూ ఎన్నికలకు నిలబడుతున్నారు. ఎన్నికలలో వీరితో ఒక్క కమ్యూనిస్టు పార్టీయే పోటీ చేస్తున్నది. కమ్యూనిస్టుపార్టీ ఇంకా తన అభ్యర్థులను నామినేట్ చెయ్యలేదు. ఎన్నికలలో తమకు అఖండవిజయం లభించడం తథ్యమని, ఫాసిస్టు వ్యతిరేకపార్టీ ఉపాధ్యక్షుడు థాకిన్‌నూ అన్నాడు. తమ అభ్యర్థులకే వోటు చేయవలసిందని ఆంగ్ సాన్, బర్మా కన్నకన్నవారికి విజ్ఞప్తి చేశాడు. "ధూస్వామిత్వాన్ని" త్వరలో రద్దుచేస్తానని ఆంగ్ సాన్, వారికి వాగ్దానం చేశాడు.

అసెంబ్లీ ఆర్థికమంత్రి ప్రతిపాదన నెగ్గింది

ప్రత్యేకాదాయంపన్ను బిల్లు, మూలధనం లాభాలపన్ను బిల్లు, పన్నుల దర్యాప్తుసంఘ స్థాపనబిల్లు ఈమూడింటిని కేంద్రప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి లియాకత్ అలీ సెలెక్టుకమిటీకి పంపవలచి నేడు (మార్చి 5-వ తేదీన) అసెంబ్లీలో ఒక ప్రతిపాదన చేశాడు. ఏ విధమైనవర్గాల జనపక్షంవారైనా సభ్యులు ఈ ప్రతిపాదనను ఆమోదించారు. మూడు బిల్లులలోని అంశాలను వివరిస్తూ లియాకత్ అలీగారు ఒక ఉపన్యాసం ఇచ్చారు.

మద్రాసుమంత్రివర్గ పరిస్థితులు

పత్రికలలోని వార్తలఖండిస్తూ ప్రధాని ప్రకటన

మదరాసు, మార్చి 5: గౌ॥టి. ప్రకాశంగారు, ప్రధాని యిట్లు ప్రకటించుచున్నారు:—

నేడుదయం కొన్ని పత్రికలందు, కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య కృపలానిగారు ప్రధానిని రాజీనామా నిమ్మని వ్రాసిరని ప్రకటింపబడిన వార్త నిజంకాదు. అట్టి లేఖ ఏమీరాలేదు.

ప్రకాశంగారి నాయకత్వంలో "నమ్మకంలేదు" అని అధికసంఖ్యాకులచే ఆమోదించబడినవిగా ఎంచబడిన తీర్మానం యొక్క "నైతిక ఫలితం"గూర్చి కూడా ఆ వార్తలలో పేర్కొనబడెను. 28 వ తేదీన, నాయకుడు సమావేశపరచిన మొదటిసభ అధ్యక్షుడు ముగించిన పిదప, ప్రతికూలురు వేరొకసభా స్వంతంగా చేసుకున్నపుడు "నైతికఫలితం"గూర్చి చర్చించుట కవకాశమే లేదు. రెండో సభలోని చర్చలు, క్రమవిరుద్ధం, న్యాయవిరుద్ధం, నీతిబాహ్యముకూడాను. ఏమంటే; మొదటిసభ ముగించబడిన పిమ్మట, యితర సభ్యు లెవరూగూడ సభ చేయరాదని న



మధనము

అనేక ఇండ్లలో ముఖ్యముగా పట్టణములను వదలి పల్లెలలో, మధనముచేయుట అవసరము. అది ఇతరవిధముగా లభించని నవీనమైన నెన్నను లభింపజేయును. బహిరంగపు ఆటల లాభమును పొందలేని అనేక హిందూ దేశపు స్త్రీలనుపలుచగాన, చాలచక్కముగాన ఉంచుటకు ఈదైనిక అవుసరము ఒకచక్కని తరుణము నొడగూర్చుచున్నది. ఉదాత్తీనుడాత్తీనముగా మధనము చేయుచు క్రమానందమైన పాటలతో ప్రాతఃకాలమందు ఇంటిని నింపుదురు.

ఇలాటి ఆరోగ్యము నిచ్చు దైనికకృత్యము అవసరపు పనిని విసకటను కలిగించుదిగా చేయును. అదే విధముగా నిత్యస్నానము ఒక అవుసరము. ఆరోగ్యమునకు, పరిశుద్ధతకు అది అవశ్యకము కాని హామామ్ యొక్క వాయిని చేకూర్చు పరిమళము దైనికకృత్యమును ఆనందదాయినిగా జేయును.

HAMAM

India's Favourite soap

హామామ్

భారతదేశపుజనులకు మక్కువయైన సబ్బు

దంకో సేల్స్ డిపార్టుమెంటు 19-ఎ, చాణియర్ వీధి, పోస్టు బాక్సు నెం. 31, మద్రాసు.

A TATA PRODUCT

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్

DIAMOND READY DYERS

Dye your clothes at home at cheap cost in fast and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black Any 11 cakes by V.P. of Rs. two only.

DIAMOND SOAP Co., Kalyan.

SAKTI'S

"శక్తి" వారి

చ్యవనప్రాశ

జలుబు, దగ్గు, శ్వాసకోశము, రొమ్ము జబ్బులకు

అగ్రగణ్యులు మధురబాయిగారి శక్తిఔషధాలయము, మద్రాసు.

ఆయుర్వేదములో అగ్రగణ్యులు. స్థాపితము 1901.

మద్రాసు ద్రాంచి: 157, బ్రాడ్వే. జి. టి. మదరాసు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్,

స్థాపితము: 1923. హెడ్డాఫీసు: మచిలీపట్టణము.

మద్రాసు, సికింద్రాబాదు, ఉత్తరసర్కారులం దంతటను ఆఫీసులు గలవు.

సీజన్ డిపాజిట్లు

3 సెలలకు, అటుపైన 2½% వంతున తీసుకొనబడును.

రు 10,000/-లు అంతకుపైన మొత్తములు ఆరునెలలకు తక్కువకాని కాలదరిమితికి 3% వంతున అంగీకరింపబడును.

30-9-1947 తేదీ తరువాత యీ డిపాజిటు నిలుప వుండనీయబడును.

వారణాశి కృష్ణమూర్తి,

ఎం. ఎ., బి. కాం. ఎల్. ఎల్. బి., సి. ఎ. ఐ. ఐ. బి.,

జనరల్ మేనేజరు.

టి! టి!! టి!!!

అన్ని తరగతుల తేయాకు - పొడిగాను, ఆకుగాను, స్టయిలుడ్ పెట్టెలలో ప్యాకింగ్ చేసి, సరసమైన ధరలకు సరఫరా చేయుదుము కోరు, చిల్లరవర్తకులనుండి ఆర్డరులంగీకరింపబడును. సెట్టుబడిపెట్టి, సరఫరాచేయగల వారు కమీషనుమీద ఎజెంట్లుగా నియమింపబడుదురు. సునూరు అమ్మకముల తెలుపుచు యీ దినువారికి వ్రాయండి.

THE MIDLAND TEA COMPANY.,
Dindigul (South India)

వేలము నోటీసు

ఇందుమూలమున తెలుపునదేమన:

1-4-1947నుంచి బెజవాడ మ్యునిసిపాలిటీయొక్క మార్కెట్టులలో 1947-48 సం॥నకు ఫీజులు వసూలుచేసుకొను హక్కు బెజవాడ మ్యునిసిపల్ కమీషనరుగారిచే 19-3-47 తారీఖునకు వేలం పూర్తిగానియెడల దరిమిలా తారీఖులలోను, మ్యునిసిపల్ ఆఫీసులో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. పాడవలచినవారు ఒక రోజు క్రుంగా సాల్వెన్సీ సర్టిఫికెట్టుతో సహా రు 3,000/-లు పైకారంభిడిపాజిట్టు కట్టి వేలం వరతులకు లోబడి పాడుకొనవచ్చును. వేలం వరతులు వగైరా వివరములు మ్యునిసిపల్ ఆఫీసు పనిచేయుకాలములో కనుగొనవచ్చును.

బెజవాడ 1-3-47. } కమీషనరు, బెజవాడ మ్యునిసిపాల్టీ.

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం తాలూకాలోని రెబ్బనపల్లి నేవులో 1947-48-వ సంవత్సరములో గుడులు వసూలుచేసుకొను అధికారమును 10-3-47 తేదీని అమలాపురం లోకల్ ఫండు విశ్రాంతి భవనములో బహిరంగముగా తిరిగి వేలం వేయబడును. వరతులు వగైరాలు కూర్చునోదావరి జిల్లా బోర్డు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(Sd) J. Ramakotayya,
For Special Officer,
District Board, E. G. Cocanada

ప్రకటన

కృష్ణాజిల్లా గుడివాడలోని శ్రీ చెరుకొండ నాగన్నగారి అన్నసత్రమునకు నూతన ట్రస్టీని ఏర్పరచుటకు నిర్ణయింపబడినది గాన ట్రస్టీగా నుండగోరువారు అందరును బందరు ప్రిన్సిపలు జడ్జీగారి వారికి 10-3-47 తేదీ లోపల దరఖాస్తులను అందజేసికొనవలెను.

G. Krishnamacharyulu,
Present Trustee,
Sri Devarakonda Naganna Choultry-
2-3-47. Gudivada.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజీకోర్టు

దావా నెం. 4321/1946

వాది: పెనుగొండ నారాయణశెట్టి & కంపెనీ

ప్రతివాది: చల్లాపురం పరందామేశ్వరావు.

పై దావా 1432-1-0 రూపాయలకు వాది తెచ్చియున్నారు. ఇది చీఫ్ జడ్జిగారి కోర్టులో 14-3-1947 తేదీన 10-45 గంటలకు విచారింపబడును. కావున ప్రతివాది అప్పుడు హాజరుకానియెడల, వారు లేకయే తీర్పునింపబడును. క. శ్రీరామన్,

వాది వకీలు.

మద్రాసు అసెంబ్లీ

బడ్జెట్ పైచర్చ

మదరాసు, మార్చి 5: నిన్న మధ్యాహ్నం అసెంబ్లీలో స్వామి సహజానందగారు బడ్జెటును విమర్శిస్తూ హరిజనులకు హెచ్చుపౌకర్యములు చేసి ఉండవలసినదనియు, దేవాలయప్రవేశపెట్టి ఉండవలసినదనియు తెలిపిరి.

అబ్దుల్ మజీద్‌గారు ప్రధానిగారి మనస్సంకల్పమును, స్తుతించుచూ వారియెడ తమకు అపరిమితమైన గౌరవమున్నదనిరి. వారి సూత్రములు ఆదర్శములు. అధికారం మేఘమండలమున సంచరించినట్లున్నదనియు, అధికారస్థానమందున్న కాంగ్రెస్‌వారు ఇంతకన్న బాధ్యతాయుతముగా ప్రవర్తించవలెనని కోరిరి. సహకార ఉద్యమము భగ్నమగుచున్నదనియు, గాని నిర్బంధము వచ్చినంతనే దాని అందమే పోయినదనిరి. మధ్యవర్తులు పనికిరాదని అనరాదనియు, దొంగమార్కెటు దార్లను బహిరంగముగా ఉరితీయవలెనని పండిత నెహ్రూతో ఏకీభవింతుమనిరి.

ప్రభుత్వ ఆహార సరఫరావిధానము విఫలమైనదనియు, పత్రికలు ఈ సందర్భమున గావించిన సేవ స్తుతనీయమనిరి. ఇది ధనవంతులు ఎదిర్చినదనుట సత్యమారమనిరి. ప్రభుత్వవిధానము వాణిజ్య సౌభాగ్యముల నాశనమొనర్చునని రి. తాము సాలెకుటుంబమునకు చెందినవారమనియు, ఇప్పుడా విద్యను మరచితిమనియు, సాలెవారిని ప్రభుత్వము ప్రోత్సహించవలెననిరి.

ప్రతివారు వడకవలెననుట అంతరిక్షమున చరించినట్లున్నదనిరి ఇది సాధ్యమని గౌరవసభ్య దేవదైన గుండెపై చెయ్యి వేసుకుని చెప్పగలరా అని అడిగిరి. తప్పనేయుట మానవస్వభావ మనియు, మంత్రివర్గమునగూడ సామాన్య మానవులే ఉన్నారనియు, వారు తప్పు దిద్దుకొని, ఈ విధానమును మార్చుకొనవలె ననిరి. జాన్ మత్తయిగారివద్దకు ఈ సందర్భమున రాయబారము వెళ్లితిమనియు, తాము బద్దనుకు వ్యతిరేకము గాదనియు, కాని మిల్లుపరిశ్రమను చంపరాదనిరి. నిర్బంధము చేయుటవల్ల అసహ్యము పుట్టకువచ్చునని రి. ఆంధ్రరాష్ట్రమున మిల్లులు తక్కువగా నున్నవనియు, వాటిని పెంచవలెననియు కోరిరి. సాలీలకు ఇచ్చు వేతనముల కంట్రోలుచేసినగాని చేనేతవస్త్రముల కంట్రోలు తీరదని కోరిరి.

విశోదములపన్ను పెంచుట అన్యాయమనియు, 1945 లో ఒకసారి హెచ్చించిరనియు, సామాన్యమానవునికి ఈమాత్రము వినోదమునైన లభింపచేయరా అని ప్రార్థించిరి. ప్రతి గ్రామమున విద్యను నిర్బంధ విద్యన్ను ప్రవేశపెట్టవలె ననిరి. ఈప్రభుత్వ మీకార్యము చెయ్యకపోయిన ఎవ్వరు చెయ్యగలరని అడిగిరి. ప్రజాస్వామ్యము వచ్చునాటికి ప్రజ నందుకు సంసిద్ధుల చెయ్యవలె ననిరి. ప్రజలు సరియైన ప్రతినిధులను పంపవలెనన్న సరియైన నాయకులు రావలెనన్న ప్రజలు విద్యావంతులగుట ప్రధానమని హెచ్చరించిరి.

ప్రధాని దేశసేవలో ముక్కాకలు దీరిన దేశభక్తుడనియు, బీదవారి సాధకబాధకముల గమనించవలెననియు కోరిరి.

అవినాశలింగం మరల ప్రభుత్వమున చేరెనా?

ఈ సమయమున అవినాశలింగంగారు త్రెజరీ బెంచిపైన కనిపించి భావ్యంగారితో మాట్లాడుచుండగా రజాఖాన్‌గారు లేచి "అవినాశలింగంగారు బుద్ధి మార్చుకొని మరల ప్రభుత్వమున ప్రధాని పక్షమున చేరెనా" అని అడిగిరి.

దానికి సమాధానముగా స్పీకరు ఊరికనేవచ్చి కూర్చొని రనిరి. అది ఖాళీగా ఉన్నందున వచ్చి కూర్చున్నానని అవినాశలింగంగారు చెప్పిరి.

శ్రీమతి లక్ష్మీఅమ్మాళ్‌గారు బడ్జెటు ప్రతిపాదనలు సామాన్యప్రజల కెంతయూ మేలుగూర్చునవిగా ఉన్నవని శ్లాఘించిరి.

చిన్న కాజీరుగారు ప్రకాశంగారి వస్త్రపరిశ్రమల విధానమే వారిపార్టీలోని సభ్యులనుగూడ విరోధులుగ చేసిందనియు, వారెంత కృషిచేసి తామే అధికారం స్వీకరించుదామనుకున్నా ప్రకాశంగారిని జయించలేకపోయిరనిరి.

అగ్యతు స్థానమునందున్న అమ్మన్న రాజగారు, ఉపన్యాసకులు బడ్జెటు గూర్చియే మాట్లాడిన బాగుండుననిరి. ఖాజీరుగారు యింకను ప్రసంగిస్తు కాంగ్రెసు ఉన్నతాధికారులు యీ ప్రభుత్వ వస్త్రవిధానమును బలపరుస్తున్నా రంటూ లేగాని యిపుడు మంత్రివర్గాన్ని ఉద్ధరిస్తారో ఊడదీస్తారో చూడవలసి యుందనిరి.

వీరు ప్రసంగిస్తు మధ్య మధ్య సర్ అంటూవుండగా పలువురు సభ్యులు నవ్వసాగిరి. శ్రీ అమ్మన్నరాజాగారు "సర్, మాదం, అనే వ్యత్యాసం గమనించి గౌరవపడక్కరలేదు. ఎలా పలికినా సరే" ననిరి.

ప్రభుత్వసభ్యులు విమానాలు, రైల్లు రేడియోలు అన్ని ఆధునిక పరికరాలు ఉపయోగిస్తు మిల్లువస్త్రాలు వదలి ఖద్దరు మాత్రమే కట్టాలని ప్రజలందరిని బలవంతం చేసినచో యిష్టంలేనివారు విప్లవులుగా తిరగవలసి వస్తుందనిరి. ఇతర రాష్ట్రాలలో లేని యీ ఖద్దరు నిర్బంధం యిక్కడెందుకుండాలనిరి. సూరిజనులు ప్రభుత్వంవారు అత్యధిక సౌకర్యాలిస్తున్నందున వారే యితరులను హరిజనులుగ చూస్తున్నారనిరి. బ్రాహ్మణుడుపౌరోహిత్యప్రపంచమంతంఇస్లాముగనని చెప్పియున్నాడు. వ్యాసమహర్షి అథర్వవేదంలోభవిష్యత్ పురాణంలో మ్లేచ్ఛమతంవచ్చునని అందులో అందరు చేరుదురని చెప్పియున్నాడు. కనుక అందరు రాత్రి రాత్రి ఇస్లామ మతంలో చేరిపోతే హరిజన సమస్యయుండదనిరి.

అ. రాజా—హిందూ ముస్లిము సమస్యకూడానా?

ఖజీర్—అవునవును. అన్ని సమస్యలు పాకిస్తానువల్ల తీరిపోతాయి.

పలువురు సభ్యులు ఖజీర్‌గారు పాకిస్తాను ప్రచారం చేస్తున్నారా బ్జటు విమర్శిస్తున్నారా అని ఆక్షేపించిరి. కాలవ్యయవధి మీరినందున డిప్టీ స్పీకర్ ఖజీర్ ఉపన్యాసం ముగించుమని కోరిరి.

టి. విశ్వనాథంగారు

ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి లెన్నేటి విశ్వనాథంగారు, ఖజీర్ గారి వినోద ప్రసంగంలో అనేక మరో ప్రపంచంలోనున్న బెర్నార్డుషానుండి, పరలోకంలోనున్న మహాత్ములవరకు పోయారు, అచంతా వినడానికి సవ్యతాలుగా నున్నా నిజం కాదనిరి.

ప్రభుత్వంవారి వస్త్రవిధానం, ఖద్దరు విధానం రెండింటిని ఒకటిగా నెంచి సభ్యులు పొరబాటు పడుచున్నారనిరి. కేంద్ర ప్రభుత్వం వారివ్వదలచిన 3,52,000 మరమగ్గములు యిప్పట్లో రావు. వచ్చినా మనరాష్ట్రానికి తగినంతమంతలు యివ్వలేవు. ఉన్న మిల్లులను మూయలేరు. అవి తగినంత వస్త్రాలు యివ్వలేనపుడు, ఉన్ననూలు కేంద్ర ప్రభుత్వంవారు తీసుకపోతున్నపుడు ఒకరికి బట్ట వుంటే, యింకో ఐదుగురికి లేనట్లుగా మన మిల్లుల ఉత్పత్తి ఉంటున్నపుడు, మగిలిన 5 గురికి కావలసిన వస్త్రాలు తయారు చేయించుటకై, ప్రభుత్వంవారు ఖద్దరు విధానం తలపెట్టిరి. అట్లాచేయక ఊరికే ఉండమంటారా? ఖద్దరువిధానం వ్యాపించినచో కోటియింట్లలోకోటికరుపుస్థాపింపబడి, రోజుకి ఒకటి రెండు గంటలు పడికి తే 30 నుండి 50 గజాలవరకు ప్రతివారికి నూలు రాగలదు. పరిశ్రమలను వికేంద్రీకరణ మొనర్చాలి. ఖజీరుగారే లేలిపిన్నట్లు పూర్వం మనదేశపు చేతిమగ్గాల వస్త్రాలు ఈజిప్టు యూరోపు దేశాలకుపోయేవి దాన్ని పడగొట్టుటకు బ్రిటిషు ప్రభుత్వం ఎట్లు తోడ్పడింకో చరిత్ర చెపుచున్నది. అట్టి పోటీకి నిలిచేగృహపరిశ్రమను పునరుద్ధరింపదలచితిమి. మిల్లులుపోటీలే యుద్ధాలకు కారణమయినవి. యుద్ధపుధాటికు ఓర్వగల్గునట్లు మన గ్రామాలను స్వయంపోషకంగా చేయాలి. ఇతర రాష్ట్రాలు గూడ త్వరగ యిట్టి విధానమును అనుసరింపగలవనిరి.

ఉత్పత్తి సహకార సంఘాల గూర్చిన విమర్శకు బదులుచెపుచు, అనుభవంగల వర్తకులను తొలగించుటలేదనియు, వారు డయిరక్టరులుగా భాగస్వాములుగా చేరి, యిదివరకు తీసుకున్న లాభాలను యికముందు ఒక్కరే అనుభవించక గ్రామమందరికి పంచమని తెలుపుతున్నామనిరి.

సహకార సంఘాల డయిరక్టరులందరు ఎన్నుకోబడినవారే. మలబారులో ఒక్కచోటమాత్రం స్థానిక పరిస్థితులబట్టి ఎన్నికకు వీలులేక 3 సెలలవరకు నామినేటెడు డయిరక్టరులుండిరి. సంఘాలు బాగా పని చేస్తున్నట్లు రిపోర్టులు వస్తున్నాయనిరి.

విశ్వనాథంగారు ప్రసంగించుచుండగ ముస్లిము సభ్యులు ఒకటి రెండు ప్రశ్నలు వేయగా తగిన సమాధానము లొసంగిరి. మూడోసారి ఖజీరుగారు అడ్డుప్రశ్న వేయదలచినా విశ్వనాథంగా రవకాశమీయలేదు. విశ్వనాథంగారు తమ అభిప్రాయములనే చెప్పిరి. వాటిని బలపరుస్తు తాము వేరే ప్రసంగం చేయుదుమని ప్రధాని రజాఖానుగారికి బదులుగ చెప్పిరి. 5 గంటలకు బడ్జెటుచర్చ ముగిసెను.

ప్రశ్నోత్తరాలు

మదరాసు, మార్చి 4: మదరాసు అసెంబ్లీ సభ యీదినం ఉదయం 11 గం. స్పీకరు శ్రీ జే. శివషణ్ముగంగారి అధ్యక్షతను తిరిగి సమావేశమైనది.

ప్రశ్నలకాలంలో రసాయినిక ఎరువులైన అమోనియా ఫాస్ఫేటు ఫాస్ఫేటుమన్నగు ఎరువులు 2000 టన్నులవరకు చెన్నరాష్ట్రానికి ప్రత్యేకింపబడియున్నదనియు ఆసగుకును గ్రైతులకు పంచటానికి కొన్ని కంపెనీలకు ప్రభుత్వం యిచ్చియున్నదనియు, వ్యవసాయ మంత్రి శ్రీ బి. వెంకటరత్నంగారు చెప్పిరి.

త్వరలో ఖాళీకానున్న పబ్లికు ఇన్‌స్ట్రక్షను డిప్యూటీ డైరెక్టరు పదవికి ఆచారం ప్రకారం ఒక ముస్లిం ఉద్యోగిని నియమించే ఆలోచన ఉన్నదాయని దేవగం అమిరుద్దీన్‌గారు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ కె. భాష్యంగారు సమాధానం చెబుతూ చాలా కాలంగా అస్థాన స్థితిలో ఒక ముస్లిం ఉంటూఉన్నప్పటికీ ముస్లిము వ్యక్తినే ఆస్థానానికివిధిగా నియమించాలనే ఆచారమేమీ లేదనియు, సీనియారిటీ అనుసరించి అర్హతగల ఒక ముస్లిం ఉద్యోగి ఉన్నట్లయితే ఆ విషయం ప్రభుత్వం ఆలోచించగలదనియు, ముస్లిములు విద్యావసరాలకు అనుగుణ్యంగా పనులను ముస్లిములు కానివారుకూడా చేయగల్గుదురనియు చెప్పిరి.

నిమ్నజాతులవారి విద్యావసరాలను చూచుకొనేందుకు ఒక హరిజనుని విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరుగా నియమించడం గూర్చి ప్రభుత్వం ఆలోచించునాయని డా॥ సుబ్బరాయన్ అడుగగా ఏఉద్యోగి అయినా అన్నిజాతుల విద్యావసరాలను గమనించి తదనుగుణ్యంగా వ్యవహరించగలడని విద్యా మంత్రిగారు చెప్పిరి.

అవసర పదార్థముల ధరలను కంట్రోలు చేయడం ప్రభుత్వ విధానమని ఆహారశాఖా మంత్రి శ్రీ రాఘవమీనన్ గారు శ్రీ ఏ. బి. శెట్టి అడిగినప్రశ్నకుసమాధానంగా చెప్పిరి. ఆహార పదార్థముల రవాణా విషయంలో ఉన్నట్టి అంతులు తీసివేయక ధరలు మాత్రం కంట్రోలు చేస్తే ప్రయోజనం లేదని ఒక సభ్యుడు చెప్పగా ఆ విషయం ఎంతవరకు సాధ్యమో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాఘవమీనన్‌గారు చెప్పిరి. అన్ని అవసర పదార్థములను ప్రభుత్వం తీసుకొని పంపకం చేసే బాధ్యతను వహించడం చాలా కష్టమనియు, దేనికో వస్తువులను ప్రభుత్వం తీసుకొని సప్లయి చేయవచ్చునసే విషయమును ప్రభుత్వం యోచిస్తున్నదనియు ఆయన చెప్పెను.

ప్రభుత్వోద్యోగాలలో 12 స్థానాలలో 1 స్థానం హరిజనులకు యివ్వబడుచున్నదనియు యీ దామాషాను ఎక్కువ చేసే విషయమును అవసరమైనే ఆలోచించడ మగుననియు, జిల్లా కలెక్టరులుగా ఉండగల హరిజను ఉద్యోగు లిప్పటికి రాష్ట్రంలో ఎవరూ లేరనియు, అన్ని అర్హతలు కలవారు దొరికితే వారిని కలెక్టరుగా నియమించ వచ్చుననియు, ప్రధానిగారు యీ విషయమై వేయబడిన పలు ప్రశ్నలకు సమాధానంగా చెప్పిరి.

పందలపాళ్ళ టెక్సు పైలు పనివారి తగాదా తీర్చుటకు అజ్జడికేటరును ప్రభుత్వం నియమించి యుండనియు, ఉభయపక్షాలు ఆ పరిష్కారమును ఒప్పుకొనునట్లు చేయుటకు ప్రభుత్వం తలపెట్టగలదనియు శ్రీ వెంకటేశ్వరులుగారి ప్రశ్నకు సమాధానంగా కార్మికసభ్యుడు శ్రీ వి. వి. గిరిగారు చెప్పిరి.

బొంబాయి ప్రదర్శనాలలో జరుగుచుండే జూదపు ఆటలను ఆపటానికి ప్రభుత్వం చర్యతీసుకొంటున్నదని, లాభాఖా మంత్రి శ్రీ కే. భాష్యంగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పిరి. చమత్కారపు ఆటలుఅనే పేరుతో యీ ప్రదర్శనాలలో జూదం ఆడడం జరుగుచుండుటవల్ల అట్టి ఆటలను కూడా నిషేధించడానికి ప్రభుత్వం పూనుకొనునాయని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు బదులుగా ఆ చమత్కారపు ఆటలు జూదపు ఆటలక్రింద వస్తాయో రావో అని మంత్రిగారు అన్నారు.

అన్వర్: రిక్కగ్గయి జుక్లబ్బులలో కూడా జూదం జరుగుచున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

భాష్యంగారు:- ఎవరు రిక్కగ్గయి జు చేశారు?

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 5:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) త్రొత్తరకం మెషిన్ (సేల్స్‌టాక్సుతో సహా) పప్పు కంట్రోల్ వెల 80-10-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది.) 1-కి రెక్కరకం

ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, కంట్రోలువెల 202-0-0.

టెంకాయనూనె 38 పౌ మగలడబ్బా...ఆముదం మిల్‌డిలెవరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 305-0-0 చక్కెర 8¼ మణుసులు "లోహట్" 58-11-6, 9మణుసులు "సగాలి" 64-9-0.

బంగారు-వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎవ్వర్డు బొమ్మ వెల 68-8-0 పెట్లాబంగారు తులం 103-0-0 మూషబంగారు 102-0-0 సీమ వెండి తులం 100 కి (రెడి) 159-8-0 తులం వెండి 1-కి 1-10-6.

నూలుధరలు

మధురమిల్సు.—20 నెం. బూకిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం. బూకిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం. బూకిదరంగు (5పౌ) 18-4-0. 80 నెం. బూకిదరంగు (5 పౌ) 24-4-0. కోయంబుత్తూరుమిల్సు.— 40 నెం కౌమధేను (10 పౌ) 17-4-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-14-0. 60 నెం కోతారి (5 పౌ) 18-4-0 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పౌ) 18-4-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 24-4-0 (5 పౌ॥ కట్టు) 60 నెం. పరుసోనీకు 18-4-0.

,, 100 ,, 31-12-0

నోటీసు

మద్రాసు స్మాలుకాసు కోర్టులో

S. C. దావా నెం. 4118 of 1946

వాది: P. C. బాలసంజన్న.

ప్రతివాది: సయ్యద్ గులాం దస్తగిరిసాహెబు

పై నెంబరు దావా, ప్రతివాదిమీద ప్రోనోటు బాకి వసూలు నిమిత్తము రూ 781-4-0 తేబడి, చీఫ్ జడ్జి కోర్టులో 11-3-47 తాత్కాలిక 10-45 వుదయం విచారణ వాయిదా వేయబడియున్నది.

టి. కృష్ణమాచారి, వాది వకీలు,

కాకినాడ ప్రి॥ స్మా॥ జడ్జివారి కోర్టులో

O. P. 8 of 1947

పిటిషనరు: పుట్టా సత్తెమ్మ.

రెస్పాండెంట్లు: పుట్టా సూరయ్య వగైరా.

పిటిషనరు భర్త లెటు సత్యనారాయణకు ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ 338585 రు పాలిసీ మొత్తం రు 3144-7-0లు జీతము టి. ఏ. బిల్లులు, బాపతు గవర్నమెంటువారివల్ల రావలసిన రు 600/- లు తాడేపల్లిగూడెం భాన్యం పర్చేసింగు ఆఫీసు దగుగారికి విక్రయించిన బాపతు రు 800/-ల పన్ను పిటిషనరుకు సర్టిఫికెట్ యిప్పించమని పిటిషనరు పై నెంబరు పిటిషను దాఖలుచేసినందున ఆక్షేపణలున్నవారు పదరు కోర్టులో ది 19-3-47 తేదీని ఖుద్దుగాని వకీలుద్వారాగాని హాజరై మనవిచేసుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానింపబడును.

టి. వెంకటాచలం,
పిటిషనరు అడ్వకేటు 1-3-47.

నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

అనకాపల్లి మునిసిపాలిటీ తాలూకా బండ్లు, మార్కెట్లు గుత్తలు (1947-48 సం॥ రల॥ తా॥) ది 11-3-1947 తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి వేలం వేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది. వివరములు మ్యునిసిపలు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

హెచ్. ఏ. ఖాన్,
కమీషనరు
మునిసిపల్ ఆఫీసు, అనకాపల్లి 27-2-47.



కావలెను

బీహార్, బెంగాల్ కోల్‌ఫీల్డ్సులో కోల్ మైన్సు లేబర్ వెల్‌ఫేర్ ఫండ్ క్రింద ఆరుగురు అసిస్టెంటు లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసర్లుగాను, 24 మంది ఫీల్డువర్కర్లుగాను పనిచేయుటకు స్త్రీలనుండి మాత్రమే దరఖాస్తులుకోరబడుచున్నవి. అసిస్టెంటు లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసర్లు:—జీతము రు 200-15-300

యోగ్యతలు:—యూనివర్సిటీ డిగ్రీయున్ను, సాంఘికసేవలో అనుభవమున్ను కలిగివుండవలెను. లేదా సోషల్ సైన్సులో డిప్లమా కలిగియుండవలెను. వృత్తిపనుల కేంద్రములను యేర్పరచి, నిర్వహించుటలో అనుభవము, సామర్థ్యముగల అభ్యర్థులకు ప్రాముఖ్యమియ్యబడును. హిందీగాని, బెంగాలీగాని తెలిసివుండవలెను. వయస్సు పరిమితి 25-35. ఫీల్డువర్కర్లు:— జీతము రు 100-10-150. యోగ్యతలు:— మిడిల్ స్కూల్ పరీక్ష ప్యాసు కావలెను. హిందీగాని, బెంగాలీగాని తెలిసియుండవలెను. యింగ్లీషు వ్రాయను చదువను నేర్చి వుండవలెను. ట్రెయినింగు అయిన టీచర్లకు ప్రాముఖ్యమియ్యబడును. వయస్సుపరిమితి: 25 యేండ్లకు దాటివుండవలెను. వెల్‌ఫేర్ స్కూల్లో ట్రెయినింగు అయిన అభ్యర్థినుల వయసు విషయములో పైన తెలిపిన వయస్సు పరిమితి సడలింపబడును. మిగతా వివరములకు దరఖాస్తుఫారములకు దిగువ అడ్రసుకు వ్రాయవలెను. దరఖాస్తులు తీసికొనుటకు ఆఖరుతేదీ 10-3-47.

లేడి కన్సిలియేషన్, ఆఫీసర్,
డిపార్టుమెంట్ ఆఫ్ లేబర్, న్యూఢిల్లీ.

కావలెను

నర్సులు, మంత్రిసానులు కావలెను

ఇందుమూలముగ అందరికి తెలియజేయవలెనుగా: 1947-వ సంవత్సరం జూన్ 15-వ తేదీన మొదలుపెట్టబడుచున్న హెల్తు విజిటర్సు కోర్సుకు, డిప్లమాపొందిన మంత్రిసానులు, నర్సులు కావలెను.

ఒక సంవత్సరపు తరిఫీదుకాలమునకు, ఆమోదింపబడిన అభ్యర్థులకు నెల 1-కి రు 40/-చొప్పున స్టైపెండు ఇవ్వబడును.

నాలుగణాలు చెల్లించి, రూల్సు, రిజిస్ట్రేషనులు, సిలబస్సు, దరఖాస్తు ఫారములు ఎడయవచ్చును.

దరఖాస్తులు యీక్రింది సంతకముదారుకు 1947-వ సం॥ ఏప్రిలు 15-వ తేదికి పూర్వము చేరవలెను.

డా॥ ఎం. వాజిహుల్లా అల్వీ,
గౌరవ కార్యదర్శి,
ప్రిన్సెస్ నీలోఫర్ హెల్తు స్కూల్,
ఏ. ఎ. గార్డన్సు, సైఫాబాద్,
హైదరాబాద్, (దక్కన్)

Saba & Co. P N H-1.

అది మిసుల ఆకర్షకమైనదై, అందముగ నున్నది; అయితే అది 'బాగా' దేనా? అనే ప్రశ్న వెంటనే స్ఫురిస్తుంది. దానికి సమాధానమే 'జామ్' అనే. జి. జి. వారిచే తయారుచేయబడిన అన్ని ప్రాముఖ్యపు వలెనే, జి.జి. జాం కూడ నాణ్యతకు, తాజా వరుసకు, ప్రత్యేకము. ఉదయభోజనంతో గాని [illegible] గాని [illegible] మధ్యాహ్నంచుట మిసుల నాస్వాదకరము.



నరసిన వెండ్రుకలు పోగొట్టుకొనుట

(గవర్నమెంటు రిజిస్టర్డు)

రంగుతో కాదు. మా ఆయుర్వేదీయ పరిశోధిత తైలము మీ వెండ్రుకలను స్వాభావికమైన నల్లదనముగలదిగా జేసి, మరల నెన్నటికి తెల్లపడకుండచేయును. పెరదు దౌర్బల్యమును చికాకు, తలనొప్పి-మున్నగునానిని కుదుర్చును. దృష్టి పాటవమును పెంపొందించును. నమ్మకము లేనిచో, మీ సొమ్ము వాపసు చేయుటకు పూచీ కొద్దిగా నెరసినచో వెలరు 2-8-0. ఇంకను యెక్కువగా నెరిస్తే 3-8-0, అంత నెరిస్తే 5-0-0.

Din Rokebak Aushdhalaya
P. O. Katri Sarai (Gaya)

రు 1,000 బహుమతి

విలిచిన బహిష్టు

దిగుబడపడవద్దు. మెన్సో లైన్ మాత్రలవలం విలిచిపోయినబహిష్టు ఒక్కరోజులో తిరిగి మొదలు పెట్టును. అరీదు రు. 5-8-0. వెంటనే పనిచేయుటకు మెన్సో లైన్ స్పెషల్ రు. 12-4-0.

సంతానని గ్రహాము

'వంపా' సహజసిద్ధంగా సంతానమును 5 నుండి 10 వరకు ఆపును. అరీదు రు 5-4-0. శాశ్వతముగ రు 10-4 లు. నూటికి నూరుపాళ్లు గుణమిచ్చును. మెన్సో లైన్ గాని, వంపాగాని పనిచేయులేదని నిరూపించినచో రు 1000/- లు బహుమతి. 3(2-32)

Kaviraj L. Singha, B R. V. B
(A. P.) Gowalmandi, Lahore.

ఒండరు నోటీసు

ఒంగోలు మాసిపాలిటీ

ఇందువలన అందరికిని తెలియపరచుటయేమనగా:- 1947-48 సంవత్సరమునకు మార్కెట్లు, స్లాటరు హౌసులు, బండ్లదొడ్డి, పందిపెంట, వేలములు మునిసిపల్ ఆఫీసులో 10-3-47 తేదిన మధ్యాహ్నము 1 గంటనుండి జరుగును. మరియు ఆ దినమునకే 1 గంటనుండి 4 గంటలవరకును అచ్చు పనికిని, కిర్సనాయిలు సప్లయికిని టెండర్లు తీసికొనబడును. ధరావతులను గూర్చియు వేలముల మరతుల గూర్చియు మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును. వేలములలో పాల్గొనవలచినవారు తమ తమ ఆస్తిపాస్తులను గూర్చి ముందుగా తెలియపరచవలెను.

K. L. Kanta Rao,
కమీషనరు.
మ్యునిసిపల్ ఆఫీసు, ఒంగోలు.

గనేరియా మిక్చర్

పెగరోగమును గ్యారంటీగా కుదుర్చును
సీసా 1-కి రు. 3-0-0.
దుర్గా మెడికల్ హాల్, బెజవాడ.

శాంతిరక్షణ చట్టం

కమ్యూనిస్టు సవరణల నిరాకరణ

చెన్నపురి, మార్చి 5: చెన్నరాష్ట్ర శాంతిరక్షణ చట్టవివరాలపై నిన్న సాయంకాలం అయిదు గంటలకు శాసనసభలో చర్చ జరిగింది. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు), మహబూబ్ అలీబేగ్ (ముస్లిం లీగ్) ప్రవేశపెట్టిన సవరణలన్నీ వీగిపోయినవి. చట్టాన్ని నిరర్థకం చెయ్యాలనే ఉద్దేశంతో ఈ సవరణలన్నీ ప్రవేశపెట్టబడినవని ప్రధాని ప్రకాశం పంతులుగారి అభిప్రాయం.

చట్టాన్ని సంవత్సరం వరకూ కాక మూడుమాసాలు మాత్రమే అమలులో వుంచాలనీ, చట్టాన్ని తిరిగి పొడిగించవలసి వస్తే ప్రభుత్వ ప్రకటనద్వారా కాక శాసన సభ ఆమోదం ద్వారా అట్లు పొడిగించాలనీ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఒక సవరణ ప్రతిపాదించారు. మహమ్మద్ ఇబ్రహీం (లీగ్) సవరణను బలపరిచారు. ఓటుకు పెట్టగా సవరణ వీగిపోయింది.

వ్యక్తుల చర్యలను నిరోధించడానికీ, నిర్బంధంలో వుంచడానికీ నిర్ణయింపబడిన రెండవ సెక్షన్‌ను పూర్తిగా రద్దుపరచాలని శ్రీ వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించారు. కాని సవరణను బలపరిచేవారులేక వీగిపోయింది.

సలహాసంఘ స్థాపనకు (అడ్వయిజరీ కౌన్సిల్) బదులు ఒక న్యాయ విచారణ సంస్థను స్థాపించాలని మహబూబ్ అలీ బేగ్ ఒక సవరణ ప్రవేశపెట్టారు. బి. పోకర్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఇబ్రహీం సవరణను బలపరిచారు.

సలహాసంఘ స్థాపన కొత్త విషయం కాదనీ, ఇట్టిది ఇంగ్లండులో ఆర్డినెన్సు సందర్భంలో స్థాపించబడిందనీ, అందులో న్యాయశాఖవారెవ్వరూ నియమింపబడలేదనీ, ప్రధాని ప్రకాశంపంతులుగారు సమాధానమిచ్చారు. నేరవిచారణ విషయంలో సామాన్యంగా జూరీ అనగా 12 మంది సామాన్య పౌరుల సంస్థమాత్రమే. అందువల్ల న్యాయవిచారణకు న్యాయశాఖకు చెందన సామాన్యపౌరుల చేతిలో ఉంచినందువల్ల ప్రమాదమేదీ లేదనికూడా శ్రీ ప్రకాశంపంతులుగారు చెప్పారు. సవరణను ఓటుకు పెట్టగా వీగిపోయింది.

సాముదాయిక జరిమానాలను విధించడం విదేశ సామ్రాజ్యప్రభుత్వానికి వెల్లడించికాని కాంగ్రెసు ప్రభుత్వానికి తగదని చెప్పుతూ, మహబూబ్ అలీబేగ్ ఈ విషయాన్ని పూర్తిగా రద్దుపరచాలని సవరణ తెచ్చారు. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) మహమ్మద్ ఇస్మాయిల్, బి. పోకర్, మహమ్మద్ ఇబ్రహీం, రజాఖాన్, (లీగుసభ్యులు) సవరణను బలపరిచారు. అరాచకానికి తావియ్యకుండా ప్రజలే పూనుకునే నిమిత్తం ఇట్టి జరిమానా నిర్ణయించబడికదని ప్రధాని ప్రకాశంపంతులుగారు చెప్పారు. సవరణను ఓటుకుపెట్టగా వీగిపోయింది.

ఈ మాదిరిగానే కొన్ని సవరణలు బలపరిచేవారు లేకనూ, కొన్ని సభచేతనూ త్రోసివేయబడినవి. సర్ స్టూఅర్టబ్రౌన్, న్యాయశాఖా మంత్రి శ్రీ కె. భాష్యం గార్లుకూడా కొద్దిపదాల మార్పులను సూచిస్తూ సవరణలు ప్రవేశపెట్టారు. వానిని ప్రధాని ప్రకాశంగారు అంగీకరించారు.

తిరిగి శాంతిరక్షణచట్టం నేటిసాయంకాలం అయిదుగంటలకు శాసన సభలో చర్చకువస్తుంది. నేటితో ఈచట్టంపై చర్చ అసెంబ్లీలో ముగియగలదు.

స్ట్రాతీ కోఆపరేటివ్ ఇంజనీరింగ్ వర్క్స్

చెన్నపురి, మార్చి 4: చెన్నరాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంకింద, యుద్ధంనుంచి తిరిగివచ్చిన సిపాయిల నిమిత్తం స్థాపించబడిన స్ట్రాతీకోఆపరేటివ్ ఇంజనీరింగు వర్క్స్ నేడుదయం గవర్నరు సర్ ఆర్చిబాల్డు నై తెరిచారు. యుద్ధసమయంలో నేర్చుకున్న వృత్తిని ప్రజోపయోగానికి వినియోగించాలన్న ఉద్దేశంతో పూర్వం చెన్నరాష్ట్రప్రభుత్వపు అడ్వైజరు సర్ నార్మన్ స్ట్రాతీ కృషిచేసి దీనిని సహకార సూత్రాలపై స్థాపింపచేశారు. కర్మాగారంలో అల్యూమినియం ప్లేట్లు, పనిముట్లు బంగాళా పెంకులు మొదలైన వానిని తయారుచేస్తారు. తపుడు పాసీయకుండా కేవలం పొట్టుమాత్రమే తీసేధాన్యపు మరలున్నవి. లేబర్ కమీషనరు శ్రీ వి. రామకృష్ణగారు గవర్నరుగారికి కర్మాగారాన్ని చూపించారు.

ఈకర్మాగారం కార్మికులదేననీ, కష్టానికి వెనుదీయక వారు నాణ్యమైన సరుకులను తయారుచేయాలనీ, రోజుకి ఎన్నిగంటలు పనిచెయ్యడానికైనా వారు వెనుదియ్యరాదనీ, వారిలోవారు కులమత, రాజకీయాది భేదాలు లేకలడా సోదరులవలె మెలగాలనీ, యాజమాన్యంతో సహకారంచేసి దేశసేవచెయ్యాలనీ గవర్నరు కార్మికులకు హితబోధ చేశారు.

ఇండియా కార్యాలయ భవిష్యత్తు

న్యూఢిల్లీ, మార్చి 4: ఇండియా కార్యాలయాన్ని ఎప్పటినుంచీ మూసివేయడమవుతుందనే విషయాన్ని గురించిఊహాగానం చేయడం ఇప్పుడిప్పుడే కూడదని ఇక్కడ ప్రభుత్వవర్గాలవారు అంటున్నారు. భారతదేశపరిపాలనాధికారాన్ని భారతీయుల హస్తగతంచేసే విధానంలో వాస్తవంగా ఇండియా కార్యాలయం ముఖ్యసాధనంగా ఉపయోగపడుతుందని బ్రిటిష్ రాజకీయవర్గాల అభిప్రాయం. అధికారమార్పుకు సంబంధించిన బిల్లులను బ్రిటిష్‌ప్రభుత్వం తరపున పార్లమెంటులో ఇండియామంత్రే ప్రతిపాదిస్తుంటాడు.

రేపు బుధ గురువారాలలో కామన్సు సభజరిపే చర్చలలో "క్విట్ ఇండియా" ప్రతిపాదనపై కాన్సర్వేటివ్ సభ్యులు ఒకకట్టుగా ప్రతికూలంగా వోటుచేయుచున్నారు.

బ్రిటిష్‌ప్రభుత్వం చేయదలచిన ప్రతిపాదన పార్లమెంటరీ ఆర్డర్ పత్రాలలోకి ఎక్కిపోయింది.

ప్రధాని అట్లీ, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఎ. వి. అలెగ్జాండర్ ఇండియా సహాయమంత్రి. ఆర్థర్ హెండర్సన్‌గార్లు పేర్లలో ఈప్రతిపాదన నమోదైవున్నది.

బకింగుహాంమిల్లు సమ్మెకట్టు

మదరాసు, మార్చి 5: బిన్నీకంపెనీ పనివారు, యితర మిల్లుల పనివారు కొన్ని వేలమంది ఊరేగింపుతో 4 తేదీ సాయంకాలం వాడియాపార్కునుండి కోటవరకు వెళ్ళి, 6 నెలల బోనసు కోరుతు కేకలు వేసిరి. బిన్నీకంపెనీ పనివారు నిన్నటి నుండి సమ్మెకట్టియున్నారు.

బకింగుహాం కర్నాటకమిల్లు పనివారు 17-2-47 తేదీన యిచ్చిన సమ్మె నోటీసులో 21 కోర్కెలు సూచించిరి. అందు 14 కోర్కెలు యిదివరకే విచారణసంఘం వారు విచారించియుండిరి. అధికలాభాల పన్ను నిధినుండి పనివారికి యిండ్లు కట్టియిచ్చుటకు యజమానులు ఇండియా ప్రభుత్వంవారి అనుమతికై వేచియున్నారు. ఇతర కోర్కెలుకూడ విచారణ సంఘానికి పంపబడినవి. కనుక పనివారు సమ్మెచేయనవసరంలేదు. విచారణ కోర్టునకు ఒప్పించిన విషయాలగూర్చి సమ్మెచేయుట న్యాయవిరుద్ధమని ప్రభుత్వంవారు చెప్పుచున్నారు.

ఇక గోధుమలు లేవు

1947 జూను ఆఖరువరకు యిక గోధుమలు సప్లయి చేయబడవు. ఉన్న మైదా గోధుమల సరకు జాగ్రత్తగా వాడుకోవాలని జిల్లాకలెక్టరులకు రెవెన్యూ బోర్డువారు తెలియజేసిరి.

1947 ఏప్రిలు దాటినగాని పైదేశాల నుండి గోధుమలు వాటి పిండి దిగుమతి అయే అవకాశం లేదు. కనుక, బియ్యం 16 ఔన్సుల రేషనున్నపుడు గూడ గోధుమలేవాడుట అలవాటు బడ్డవారికి, సర్వదా బ్రెడుతినే అలవాటుగలవారికి, ఆరోగ్యంచెడే విధిగా గోధుమలు తినేవారికిమాత్రమే గోధుమలు 16-2-47 తే నుండి యివ్వాలని ప్రభుత్వంవారు ఉత్తర్వుచేసిరి.

ఉ. విశాఖ విన్నపం

శ్రీ గొ॥ లచ్చన్నగారు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శిగారు, కె. అప్పలనాయుడు, రహిమానుఖాను, వి. నరశింహం, శాసనసభ్యులు జి. కుమారస్వామిశాస్త్రి. గురువులుగార్లు ఎస్. సూర్యప్రకాశరావు మరికొందరు ఉ. విశాఖజిల్లా కాంగ్రెసు సంఘంతరపున ప్రధానివద్దకు, రివెన్యూమంత్రి, ఆహారశాఖమంత్రి, పరిశ్రమలమంత్రిగార్ల వద్దకు రాయబారం వెళ్లిరి.

విశాఖజిల్లా విభజనగూర్చి, వంశధార, నాగావళి, మహేంద్రతనయ ప్రాజక్టుల గూర్చి, ఎస్టేటు సవరణచట్టం, కొబ్బరి కంట్రోలు, జాలరులకు నూలుకోటా గూర్చి విన్నపములు బాధలు చేసిరి.

సమత

'సమత'అనే మాసపత్రికను తెలుగులో ప్రచురించుటకు శ్రీ వేలూరి సదానందంగారు 4 తేదీన చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో పబ్లిషరుగాను ఎడిటరుగాను, డిక్లరేషన్ పొందినారు. 379, ఎస్ప్లనేడ్ నుంచి యీ పత్రిక వెలువడును.

జయప్రకాశనారాయణ్ ఆంధ్రదేశపర్యటనం

"అఖిలభారత కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నాయకుడు జయప్రకాశనారాయణ్ గారు ఈనెల 7 వ తేదీనుండి ఆంధ్రదేశంలో పర్యటనం చేస్తారని లోగడ కార్యక్రమం నిర్ణయమైంది. కాని ఆరోజుకు తాము రాలేమని, తరువాత రాగలమని కనుక ప్రస్తుతానికి ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయవలసిందనీ, కోరుతూ జయప్రకాశనారాయణగారు బుధవారం తంతీ ఇచ్చారు. ఆప్రకారం వారి పర్యటనం వాయిదా వేయబడింది" అని అల్లూరి సత్యనారాయణరాజుగారు తెలియజేస్తున్నారు.

ఇండియా మంత్రి శాఖల భవిష్యత్తు

కామన్సుసభలో ప్రశ్నలకు హెండర్సన్ జవాబులు

లండన్, మార్చి 3: భారతదేశంలోని ఇండియామంత్రిశాఖల (ఇండియన్ సివిల్ సర్వీస్, పోలీసుసర్వీస్) ప్రస్తుతి ఈరోజు కామన్సుసభ ప్రశ్నోత్తర సమయంలో వచ్చింది. 1948 జూన్ మాసంలోగా పీటికి స్వస్తి చెబుతారా, లేక పనిచేయడం ఇష్టంలేనివారికి ఎంత పింఛన్ వస్తుందో లెక్కచూచుకొని పరిహారంతో ఉద్యోగాలనుంచి విరమించనిస్తారా అని కాన్సర్వేటివ్ పక్షసభ్యుడు బ్రిగడీర్ లో ప్రశ్నించాడు.

ఇండియా సహాయమంత్రి హెండర్సన్ ఇలా బదులుచెప్పాడు: "ఈ విషయాన్ని గురించి ఇంకా ఆలోచిస్తున్నాము కాబట్టి, ఇప్పుడు ఏవిధమైన ప్రకటన చేయడానికి వీల్లేదు."

బ్రిగడీర్‌లో: ప్రకటన ఎప్పుడు చేస్తారో చెబుతారా?

హెండర్సన్: బాధ్యతాయుత భారతీయులకు అధికారాన్ని అప్పగిస్తామని ప్రధాని అట్లీ ప్రకటనచేసి పదిరోజులు మాత్రమే అయింది. దీనికి సంబంధించిన వివరాలన్నిటినీ తయారుచేయడానికి కొంత వ్యవధి అవసరమంటే బ్రిగడీర్‌లో ఒప్పుకుంటారనుకుంటాను.

గాడ్‌ఫ్రే నికల్సన్: ఇంత సందిగ్ధంగా వుంటే భారతదేశ పరిపాలనావిధానం ఘోరమైన దెబ్బతింటుందనే విషయాన్ని మంత్రి గ్రహించడంలేదా?

హెండర్సన్: ఈ వ్యవహారాలన్నిటినీగురించి ఆలోచించడం పూర్తిఅయి ఒకనిర్ణయానికి రాగానే ప్రకటనచేస్తాము.

జాన్ రాంకిన్: (కార్మిక సభ్యుడు) పరిహారం ఇవ్వడానికి బాధ్యులు ఇండియా ప్రభుత్వమా, బ్రిటిష్ ప్రభుత్వమా?

హెండర్సన్: ఇలాంటి విషయాలన్నిటినీ ఆలోచిస్తున్నాము.

క్రాలీ (కార్మిక సభ్యుడు): ఇండియన్ సివిల్‌సర్వీసులో లోగడ పనిచేసి వచ్చినవారికి తిరిగి ఉద్యోగం దొరకడం కష్టంగావున్నది. కాబట్టి, వారి సహాయార్థం ఒక ప్రత్యేక సంఘాన్ని స్థాపించడం మంచిదికాదా?

హెండర్సన్: ఇండియా, బర్మా సర్వీసుల పునరుద్యోగశాఖ ఒకటి వుండనే వున్నది. ఇండియా కార్యాలయ జనరల్ డిపార్టుమెంటు కూడా ఈ విషయంలో పనిచేస్తున్నది.

చిన్నవిత్తునుండి మహా సింధూరవృక్షము పుట్టుచున్నది. ప్రకృతి విషయములో నెట్లో మానవజాతిలోనూ అంతే. చిరాకుదనం, బడలిక ప్రాణాంతకములు కాకముందే వాని నరికట్టవచ్చును. దానికి జవాబు వింకోలా అనెడి బలవర్ధకౌషధము. St. V.I.

తిరుగులేని మందు

తిరుగులేని మునిసిపాలిటీ

వరదలవల్ల చెల్బుతిన్న, 10 కోట్లు లను మరమ్మతు చేయుటకు, తిరుపతి మునిసిపాలిటీ కమిషనరుగారిచే, వారి ఆఫీసులో 24-3-47 తేది సాయంత్రము 4 గంటలవరకు సీలువేయబడిన టెండరులు తీసికొనబడును. పని మొత్తము విలువ రూ 10,465/- మునిసిపల్ ఖజానాలో ఒక రూపాయి చెల్లించి టెండరుఫారములు స్పెసిఫికేషనులు బడయవచ్చును.

(సం.) పి. సుందరరాజులునాయుడు,
కమీషనర్.

ప్రకటన

కంట్రోలుధరలకు, కొబ్బరికాయలు,

కొబ్బరి దొరుకును. కావలసినవారు యీక్రిందివారికి వ్రాయుడు.

Asher & Co., Commission Agents,
Calicut & Badagara.

నెలకు రు. 775 సంపాదించు

మాస్టాండర్డు న్యూగోల్డు, ఫ్యామనబుల్ నగల సంగతి గురించి చెప్పనక్కరలేదు. ఒరిపిడిరాయిమీద యీ బంగారు అచ్చుమైన సరకు బంగారమువలె రంగు, కాంతులిగి, తేలికగా సాగు మెత్తదనము కలదని, అందరికి తెలిసిన విషయమే. దీని అమ్మకమువల్ల మా యేజెంట్లు వేలకు వేలు సంపాదించుచున్నారు. మీరు మాత్రమెందుకు సంపాదించరాదు? నేడే మా ఏజెన్సీపరతులకు వ్రాయండి. మాఏజెంటుకు సచిత్రమైన క్యాటలాగుతోపాటు, ఒకజత చెవిపోగులు ఒక జత గాజులు, ఒక్కలాకెట్ రెండు బొంబాయి రకపు ఉంగరములు పంపుదుము.

United Traders, Shiva Nivas,
Souterganj, Cawnpore.

చివరివారము! చివరివారము!

లైసన్సు 11-3-47 వరకే.

కనుక 11-3-47 మంగళవారం మరచిపోకుడు.

గ్రాండ్ ఫెయిరీ సర్కస్,

పి పీల్సు పార్కు.

కార్యక్రమపు మార్పు 3-3-47 నుండి, అన్ని ఆటలకు, విద్యార్థులకు తగ్గింపు ధరలు 11-3-47 వరకు చెల్లును. కంట్రోల్ధరలుండి కూపనులకు హెచ్ డ్యాక్టర్లు వ్రాయవలెను. 20 మంది విద్యార్థులతో నొక యుపాధ్యాయుడు వచ్చినచో, ఆ యుపాధ్యాయుడు ఉచితముగ లోనికి రావచ్చును. కూపనులక్కరలేదు,

రోజూ రెండాటలు: సా॥ 6, రా॥ 9-30. శని, ఆదివారాలు- మ॥3, సా॥6, రా॥9-30

సగరములో పుత్తడి ప్రదర్శనము.
అవకాశము పోగొట్టుకొనకుడు.

పన్నుతో గూడ మామూలు రేట్లు.—

4 సీట్లు పూర్తిబాక్సు	రూ	20-0-0
సింగిల్ బాక్సు	,,	5-8-0
మొదటి తరగతి	,,	3-0-0
రెండవ తరగతి	,,	1-8-0
గ్యాలరీ	,,	0-12-0

విద్యార్థులకు పన్నుతో కూడ తగ్గింపు రేట్లు. సింగల్ బాక్సు రూ 3/- మొదటి తరగతి రూ 1/10-0, రెండవ తరగతి రూ 0-13-0, గ్యాలరీ రూ 0-6-6.

ప్రొప్రయిటరు- జనరల్ మేనేజరు-
ప్రొ॥సి,అంబూ. కె.జి.సంబియార్.

కంట్రాక్టరు—ఏ. జి. కన్నప్పమొదలియార్, పార్టనర్, ప్రొడెన్షియల్ ట్రేడింగ్ కంపెనీ, లెదర్‌సుప్పు మాన్సుఫాక్చరర్సు. అండ్ సబ్ ఏజెంట్లు, ఫ్లెక్సు షూస్ పచ్చయప్పాస్ బిల్డింగ్సు ఎస్ప్లనేడ్, మద్రాసు.

1947 లో మీ అదృష్టము

మీరు వక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసిపంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ, ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 2 (2-31)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

మీ అదృష్టము

పురుషుని అదృష్టము క్షణికము. దాని మార్పులను దేవతలుకూడ తెలిసికొనజాలరని హిందూధర్మశాస్త్రములు చెప్పును. అది నిజము. ఆహారాత్రములు, ఆటుపోటులు, ఋతుమాలలు, గృహస్థిధర్మప్రబోధితములై నడుపబడుచున్నవి ఏ వివేకశాలియైనను మార్పులను, కాలమునకు, కారణములను తెలుసుకొనగలడు. ఈధర్మము, మానవుని నిత్యజీవితమందు ఫలింపజాలదు. సీతారామచంద్రుడై కిరీటాలంకృతుడు కావలసినవాడు జానకీ, శ్రీరామచంద్రుడు వనవాసమునకు పంపబడెను. పూర్వకాలీనములైన యీ సంగతులు నేడు ప్రతిగృహములలో, క్రొత్త పద్ధతులలో ప్రతిఫలిస్తున్నవి. ఎందుల కీ మార్పు? అదృష్టదేవతనిష్కరుణయనుట నిజమా?—దీనికి విరుగుడు లేదా? భారతీయజ్యోతిశ్శాస్త్రము జీవితరహస్యముల నన్నిటిని సమగ్రముగ విచారించి—యీ దుష్టశక్తులనుండి రక్షింపబడుటకు తగినమార్గముల సూచించియున్నది. ఈ దివ్యశాస్త్రపారంగతులైన కొలదిమందిలో, రాజ్-జ్యోతిష్ గారు అగ్రశ్రేణికి చెందినవారు.

రాజ్ - జ్యోతిష్

పండిత్ హరిశచంద్రశాస్త్రి—జ్యోతిషనిలయము, 141/1C, రూసా రోడు, శాఖిష్ట్, కలకత్తా...26. హజ్రాపార్కుకు తూర్పువైపు. ఫోను: దక్షిణం 978.

వారి అద్భుత కవచములచే గ్యారంటీగా తృప్తిపరచగలరు:

శాంతి కవచ దీనివల్ల మనశ్శాంతి, కుటుంబసౌఖ్యము, కలిగి జబ్బులు నయమగును. క్రమాదములు, అకాలమరణం, అగ్ని, చోరభయముల నుండి కాపాడును. పరీక్షలో నెగ్గించును. దేహమనోశక్తులను వృద్ధిచేయును. ఇది అన్ని దుష్టగ్రహములను సంతోషపరచును. కాబట్టి దీనిని ధరించినవారిని అన్ని ఆపదలనుండి కాపాడును. మామూలుది రు 5/-లు. ప్రత్యేకము (వెంటనే గుణమిచ్చునది) రు 20/-లు.

బాగళ కవచ వృత్తిలో అభివృద్ధిపరచును. పేరు ప్రఖ్యాతులు కలిగించును. వుద్యోగములో ప్రమోషన్ కలిగించును. వ్యాపారము, ఆరోగ్యములందు లాభ మొనగూర్చును. ఈ కవచమును ధరించి గొప్ప గొప్పవారు జాతిమతివివక్షత లేకుండ శత్రువులను జయించి, యేమాత్రము కష్టములేకుండ శ్లిష్టమైన దావాలలో గెలుపొందినారు. కుటుంబీకులకు యిది చాలమంచిది. మామూలు రు 12/-లు. ప్రత్యేకము (వెంటనే గుణమిచ్చునది) రు 45/-లు.

నృసింహ కవచ ఇది అన్ని విధముల స్త్రీవ్యాధులను కుదుర్చును. మామూలు రు 10/-లు. ప్రత్యేకము (వెంటనే గుణమిచ్చునది) రు 29/-లు.

అకర్‌సాని కవచ శత్రువులతోగూడ స్నేహము కుదుర్చును. మామూలు రు 12/-లు. స్పెషల్ (వెంటనే పనిచేయునది) రు 50/-లు.

వీరి జ్యోతిషమునకు, తాంత్రికక్రియలకు, నిరర్థమైన ఫలితములకు అద్భుతమంది స్వయముగా తెలిసికొన్నవారిలో క్రింద తెలిపినవారు కొందరు:

హిస్ హైనెస్ రాజా ఆఫ్ డెంకెనాల్, ఒరిస్సా, కలనల్ గోవిందప్పన్సర్ జంగ్ బహదూర్, నేపాల్ రాజా; ఫజుల్‌హక్, మాజీ బెంగాలుప్రధాని; శ్రీ కె. ఎస్. దలాల్, మానేజింగు డైరెక్టరు, వాధ్వా బ్యాంకు లిమిటెడ్; హిజ్ హైనెస్ రాజా జగన్నారాయణసింగు, గయ; శ్రీ పి. కె. సేన్, పాట్నా హైకోర్టుజడ్జి; శ్రీ పి. ఆర్. దాస్, బార్-ఎట్-లా, పాట్నా; శ్రీ రోహిణీకుమార్ చౌదరి, ఎం ఎల్. ఎ., అస్సాం; జగద్విఖ్యాతనటకుడు శ్రీ ఉదయశంకర్; శ్రీ జె. సి. చక్రవర్తి, కలకత్తా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు; శ్రీ శశేంద్రనాథగుప్త, ఎం. ఎ., పి. హెచ్. డి. కలకత్తా సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు; సర్ అబ్దుల్ కరీంఖాన్, రామ్పుర్ నవాబ్; శ్రీ ఎస్. ఎస్. నాగరాజ్, మద్రాస్; శ్రీ కె. వెంకటరావు, విశాఖపట్టణము; శ్రీ జె. డి. తాతా, బొంబాయి; శ్రీ ఏ. చాండ్లర్, ఇంగ్లండు; శ్రీ ఎఫ్. జి. వైట్; సౌత్ ఆఫ్రికా మున్నగువారు.

అతడు ముందు నడిస్తే ఇతరులు అనుసరిస్తారు.

నేడే వీరిని సంప్రదించండి, లేదా వ్రాయండి.

తామర, కురుపులు, యెగ్జీమా, మొటిమలు, కోతలు, గజ్జి వగైరాలను పోగొట్టుటకు

"సోనాల్" "SONAL"

'బయోసరస' 'Bio-Sarasa'

రక్తమును శుద్ధిపరచుటలో మిక్కిలి శక్తివంతమైన టానిక్కు. వాతరోగము, కీళ్ల వాతము, నడుమునొప్పి, తుంటినొప్పి, పొలుసు రోగము, తామర, చర్మవ్యాధులు నన్నిటిని పోగొట్టును.

డిస్ట్రిబ్యూటర్లు

టి.ఎస్.సి. నాగలింగంపిల్ల & సన్సు, కెమిస్టులు, మధుర.

డిపెన్సులైనులో సమీకరణము

మానవశరీరంలో నిత్యమూ, వ్యాధికారక సూక్ష్మక్రిమి సముదాయంతో, యుద్ధం జరుగుతునే వుంటుంది. సహజ నిరోధకశక్తిని బలపరచటానికి, అంటు రోగ కారక క్రిమి సముదాయముల యొక్క అభివృద్ధిని అరికట్టటానికి

సూపర్ - నియో - కాడ్

మీ వద్ద అర్థాకర్షపడవచ్చును.

SUPER NEO-COD

(బహుళములైన విటమినుల టానిక్కు)

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్, కలకత్తా. 13.

మద్రాసులోని స్టాకిస్టులు —మెసర్సు దాదా అండ్ కో, 86 వైనియప్ప నాయక్ వీధి, పి. టి. మద్రాసు; ఈ క్రిందివారు, బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్‌వారి ప్రాదేశిక స్థానములు. ప్రత్యేక డిపోలు కలిగియున్నారు. మద్రాసు - మెసర్సు-ఎస్. ఎస్. మహాదేవన్. 39, సెకండ్ లైన్ బీచ్. మద్రాసు. మధుర-మెసర్సు-ఎస్. ఎస్. మహాదేవన్. 260, గుళ్ళ షెడ్ వీధి. మధుర.

BENGAL IMMUNITY CO. LTD. CALCUTTA.13

GRASP/SN/BI.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras